PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

THE ANDHRA PATRIKA

Regd. No. 1118

బుధవారము
మంగళవారం
23-10-'73

సంపుటం: 60
సంచిక: 196

పుటలు 4 వెల: 16 పైసలు
(విమానంద్వారా 21 పైసలు)

ఆంధ్రపత్రిక చందా వివరాలు

(అడ్వాన్సుగా సంవత్సరానికి మాత్రమే)	మామూలుగా రూ. పై.	రిజిస్టర్డ్ పోస్టుద్వారా రూ. పై.
సంవత్సరం చందా	58—00	66—00
అర్ధ సంవత్సరం చందా	29—00	33—00
3 నెలల చందా	14—50	16—50
నెల చందా	4—88	5—60

గమనిక:—సొమ్ము ముందుగా చెల్లించి వారికి పై చందా కట్టి వర్తమానము.

ఆనందమయ పరిమళమునకు
సూర్జహాన్ సెంట్స్
సూర్జహాన్ సెంట్స్ కంపెనీ, పిఠాపురం

సోమవారం రాత్రి 10-30 కు పశ్చిమ ఆసియా పోరు విరమణ

అమెరికా రష్యా సమష్టి కృషి ఫలితం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 22:

వెంటనే యుద్ధాన్ని నిలిపివేయ వలసిందిగా పశ్చిమాసియా యుద్ధంలో ప్రమేయం వున్నవారి నందరినీ కోరుతూ అమెరికా–రష్యా సమష్టిగా ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని సమితి భద్రతామండలి నేటి ప్రాతఃకాలం ఆమోదించింది.

ఈ తీర్మానం భారత కాలమానం ప్రకారం రాత్రి 10–30 గంటలకు అమలులోకి వస్తుంది.

14—0 వోట్లతో ఈ తీర్మానం ఆమోదించబడింది. చైనా వోటింగులో పాల్గొనలేదు.

మధ్యప్రాచ్యంలో అటు యుద్ధం గానీ, శాంతిగానీ, లేని పరిస్థితిని ఏర్పాటు చేసే కిడ్నేశంతో రెండు అగ్ర రాజ్యాలు కలిసి ఈ ప్రతిపాదన చేశాయని ఆలోచిస్తూ, చైనా వోటింగులో పాల్గొనడానికి తిరస్కరించింది.

ఇస్రాయిల్ కొన్ని షరతులతో ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈజిప్టు తన ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకునే హక్కుతనకు వున్నదని, యుద్ధంద్వారా భూభాగాలను స్వాధీన పరచుకోనడం చెల్లనేరదని పునరుద్ఘాటించినదేగానీ తాను యుద్ధ విరమణకు అనుకూలమా కాదు అనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేదు.

శాంతి సదస్సాన్ని ఇస్రాయిల్ ఆమోదించినదని, ఈ విషయంలో నేటి ఉదయం ఇస్రాయిల్ మంత్రి మండలి ఏకగ్రీవంగా నిర్ణయించిందని, టెల్‌అవీవ్‌లో ప్రభుత్వ ప్రతినిధి చెప్పడించారు.

అమెరికా, రష్యాలు భద్రతా మండలికి సమర్పించిన తీర్మానం ఈ క్రింది విధంగా వుంది:

1. ఈ తీర్మానాన్ని భద్రతా మండలి ఆమోదించిన 12 గంటలు లోపున మధ్యప్రాచ్య యుద్ధంలో పాల్గొంటున్న దేశాలన్నీ కాల్పులను విరమించి, తమ సైనిక కార్యకలాపాలను కట్టిపెట్టాలి.

2. కాల్పుల విరమణ అమలు జరుపబడిన వెంటనే ఆయా పక్షాలవారు 1967 భద్రతా మండలి తీర్మానాన్ని (నెం. 242) పూర్తిగా అమలు జరుపడం ప్రారంభించాలి.

3. ఒక ప్రక్క యుద్ధ విరమణ అమలు జరుపుతూ వుండగానే రెండవ ప్రక్క మధ్యప్రాచ్యంలో న్యాయమైన శాశ్వతమైన సశాంతిని సాధించే నిమిత్తం ఆయా పక్షాల వారంతా సంప్రదింపులు ప్రారంభించాలి.

మధ్యప్రాచ్యం పరిస్థితి పరిశీలనకు భద్రతా మండలి నేటి ఉదయం సమావేశమైనప్పుడు ఈజిప్టు, ఇస్రాయిల్ ప్రతినిధులుమాత్రమే సభలో వున్నారు. సిరియా ప్రతినిధి లేరు.

అమెరికా ప్రతినిధి జాన్‌స్కెర్లీ తీర్మానాన్ని ప్రతిపాదించిన వెంటనే సిరీయా ప్రతినిధి. జామిల్ బరూదీ లేచి నిలబడి, "రెండురాజ్యాలూ తిరిగి అధికార రాజకీయపు చతురంగానికి పలుకుబడిరంగాల ఏర్పాటుకు పూనుకున్నాయి" అన్నారు.

అమెరికా, రష్యా ప్రతినిధులు తాము పరిస్థితిలో ఈ సంయుక్త తీర్మానాన్ని ప్రతిపాదించ వలసివచ్చినదో వివరించారు. యుద్ధ

బెజవాడ గోపాలరెడ్డి ఢిల్లీ ప్రయాణం

నెల్లూరు, అక్టోబరు 22: డా: బెజవాడ గోపాలరెడ్డి ఈ నెల 30 వ తేదీన ఢిల్లీకి బయలుదేరి వెడతారని తెలుస్తున్నది.

బహుశా వారు అక్కడ శాసన సభాపక్ష నాయకుని ఎన్నుకునే విషయమై జరిగే సంప్రదింపులలో పాల్గొనవచ్చును. (స్వ. వి.)

వెంకటగిరిలో భారీ వర్షం

వెంకటగిరి అక్టోబరు 22: ఈ పట్టణంలో నేడు భారీ వర్షం కురిసింది. 66 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయినట్లు తెలిసింది. (స్వ. వి.)

మాస్కోలో చర్చలు పూర్తి చేసుకొని కిస్సింగర్ ఇజ్రాయిల్ ప్రయాణం

వాషింగ్టన్ అక్టోబరు 22: మధ్యప్రాచ్యంలో జరుగుతున్న సంఘర్షణ పరిష్కారానికి ఇస్రాయిల్ వెళ్ళవలసిందిగా విదేశాంగమంత్రి శ్రీ హెన్రీ కిసింజర్‌ను అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ ఆదేశించారని శ్రీ వైట్‌హౌస్ నేడు ఇక్కడ ప్రకటించింది

శ్రీ కిసింజర్ ఈ రోజు మాస్కోనుంచి బయలుదేరారు

డాక్టర్ కిసింజర్ రష్యా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్‌తో మొన్న రెండుగంటలసేపు, నిన్న నాలుగు గంటలసేపు—మొత్తం ఆరు గంటలసేపు చర్చలు జరిపారు.

నిన్న శ్రీ బ్రెజ్నేవ్‌తో చర్చలు జరిపాక, ఆయన ఆస్ట్రేలియా, ఫ్రాన్సు, బ్రిటన్‌ల రాయబారులతో సమావేశమయ్యారు. ఆతర్వాత ఆయన రష్యా విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికోతో 45 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

ఈ చర్చలను గురించి నిన్న సాయంత్రం అమెరికా రాయబారి కార్యాలయం ఒక ప్రకటన చేసింది 'మధ్య ప్రాచ్యంలోని ప్రస్తుత పరిస్థితిని సవిస్తారంగా పరిశీలించడం జరిగింది శాంతిని పునరుద్ధరించడానికి వీలున్న మార్గాలను గురించి చర్చించడమైంది" అని ఈ ప్రకటనలో ఉన్నది.

మధ్యప్రాచ్య సమస్య పరిష్కారానికి సంబంధించిన అంశాల విషయంలో రష్యా ధోరణిలో మార్పు వచ్చినట్లు ప్రాన్సు నిన్న సూచించింది.

ప్రాన్సు రష్యా ప్రదాని శ్రీ కోసిగిన్, ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ అన్వర్ సాదత్‌తో జరిపిన చర్చల గురించి, క్రెమ్లిన్‌లో శ్రీ కిసింజర్‌తో జరిగిన ప్రస్తుత చర్చలను గురించి పేర్కొన్నది. కాని భద్రతామండలి తీర్మానం గురించి ప్రస్తావించనే లేదు. లోగడ జరిగిన చర్చలలో ఈ తీర్మానం ఎంతో ప్రాధాన్యత వహించింది.

న్యాయమైన, శాశ్వతమైన శాంతిని సాధించడం, అన్ని దేశాలకు, ప్రజలకు రక్షణలు కలిగించడం అత్యవసరం అని, అటువంటి శాంతిని నెలకొల్పడానికి సాయపడేందుకు రష్యా సిద్ధంగా ఉన్నదని ప్రావ్దా తెల్పింది.

ఈజిప్టు వార్తల సెన్సారింగ్ తొలగింపు

కైరో, అక్టోబరు 21: మధ్యప్రాచ్యంలో ప్రస్తుత యుద్ధం ప్రారంభమైనప్పుడు ఈజిప్టు వార్తాలపై విధించిన సెన్సారు పద్ధతిని నిన్న తొలగించింది.

ఇస్రాయిల్ మాత్రం 1967 యుద్ధం చిత్రాలనుతీసి, ప్రస్తుతం సైనాయ్, గోలన్ మిట్టలలో జరుగుతున్న యుద్ధం చిత్రాలుగా చెప్పుకుంటూ ప్రపంచాన్ని మోసం చేస్తోందని ఈజిప్టు ప్రభుత్వ ప్రతినిధి అహ్మద్ రదిన్ అన్నారు. తమపైనికులు విజయాలు పొందుతున్నట్లు చెప్పుకోడానికి ఇస్రాయిల్ ప్రయత్నిస్తోందని, యుద్ధరంగంలో జరుగుతున్నది ఇందుకు భిన్నంగా వున్నదని ఆయన చెప్పారు. ఇస్రాయిల్‌లోని విదేశ పత్రికా ప్రతినిధులను యుద్ధరంగానికి వెళ్ళనివ్వడం లేదని, యుద్ధ వార్తలన్నీ ఇస్రాయిల్ విలేఖరులే ఇస్తున్నారని ఆయన అన్నారు.

అల్జీరియా విజ్ఞప్తి

అల్జీర్స్, అక్టోబరు 22: ఇస్రాయిల్‌కు ఆయుధాలు, వలంటీర్లు తమ భూభాగాల గుండా వెళ్ళకుండా నిరోధించవలసిందిగా అల్జీరియా పశ్చిమ ఐరోపా రాజ్యాలకు విజ్ఞప్తి చేసింది.

అల్జీరియా మొన్న అమెరికాకు చమురు రవాణాను నిలుపుదల చేసింది. నెదర్‌లాండ్స్‌కు రవాణాలను నిషేధించింది.

గోలాన్ మిట్టల రంగంలో సిరియా ఇస్రాయిల్ బలాల బాహాబాహీపోరాటం

డమాస్కస్, అక్టోబరు 22: హెర్మాన్ శిఖరంపై సిరియున్నకు, ఇస్రాయిలీకు మధ్య బాహాబాహీ పోరాటం సాగుతున్నదని సిరియా సైనిక ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు. ఇస్రాయిల్ హెలికాప్టర్లు, ఆ శిఖర సానువులపై యీ ఉదయం దాడి చేసిన మీదట పోరాటం ప్రారంభమైంది.

నిన్న ప్రారంభమైన యీ పోరాటం ఇంకా కొనసాగుతూనే వున్నట్లు యీ ప్రతినిధి చెప్పారు. కాని వివరాలు తెలుపలేదు.

గోలన్‌మిట్టల ప్రాంతంలో అదే రంగంపై భయంకరమైన విమానయుద్ధం చెలరేగుతున్నదని ఒక ప్రతినిధి చెప్పిన అయిదు గంటల తరువాత యీ ఉదయం 7—50 కి యీ ప్రకటన వెలువడింది

నిన్న మధ్యాహ్నం ప్రారంభమైన యీ యుద్ధంలో 11 ఇస్రాయిలీ విమానాలు కూల్చివేయబడ్డాయని ఆయన చెప్పారు.

అదే సమయంలో ఇస్రాయిలీలు 3 వేల మీటర్ల ఎత్తున్న పర్వతంమీద దాడి ప్రారంభించారు.

వెనుటటి ఎడత దాడిని పర్వతంమీద వున్న సిరియా బలాలు వాకం చేశాయని అయితే తిరలు తిరలుగా జరుపబడుతున్న యీ దాడులను ప్రతిఘటించటానికి ఆదనపు బలాలను దింపవలసి వచ్చిందని సిరియా ప్రతినిధి పేర్కొన్నారు.

ఈ యుద్ధంలో యిద్దరు ఇస్రాయిలీ విమానకాదకులు పట్టుపడ్డారు. ఒకరు. తరువాత మరణించగా ప్రమాదస్థితిలోవున్న రెండవవాడకాని ఆస్పత్రిలో చేర్చారు.

తరువాత అధికారులు డమాస్కస్‌లోని ఒక ఆస్పత్రికి విలేఖరులను తీసుకొనివెళ్లి పరిశీలించదుతున్న ఆ ఇస్రాయిలీ విమాన చోదకుని చూపించారు.

ఇస్రాయిలీ పదాతి బలాధిపతి లెఫ్టినెంట్ జనరల్ డేవిడ్ ఎలాజార్ రాత్రి ఇస్రాయిల్ రేడియోలో మాట్లాడుతూ పశ్చిమాసియా పోరాటం పరిష్కారమార్గంలో వున్నట్టు తెలియజేశారు.

దక్షిణరంగంలో తెంపులేకుండా నడుస్తున్న ఈ యుద్ధంలో సూయజ్‌కాలువ పడమటిగట్టువున్న ఇస్రాయిలీ బలాలు ప్రముఖపాత్ర నిర్వహిస్తున్నాయని ఆయన చెప్పారు.

ఇస్రాయిలీ బలాలు సూయజ్ పడమటి గట్టువగల తమ శిబిరం వెడల్పును 40 కిలోమీటర్ల వరకు విస్తరించాయనీ, మూడు వంతెనల మీదుగాను, విమానాల లోను ఆదనపు సైన్యాన్ని తెప్పించుకుంటున్నాయనీ ఇస్రాయిల్ చేసిన ప్రకటనలపై వ్యాఖ్యానిస్తూ జనరల్ ఎలాజార్ పై విధంగా తెలియజేశారు.

కాలువమార్గం పొడుగునా, ఉత్తరదిశన పోర్టుసయీద్, దక్షిణాన పోర్టుటాఫిక్ మధ్యగల పెక్కు ఈజిప్టు రాకెట్ ప్రయోగకేంద్రాలు యిప్పుడు పనిచేయనందున ఇస్రాయిలీ విమానాలు ఎక్కువ స్వేచ్ఛగా విహరించటానికి యిప్పుడు అవకాశం లభించిందని ఇస్రాయిల్ రేడియో తెలిపింది.

దక్షిణప్రాంతంలో జరుగుతున్న యుద్ధాన్ని సూయజ్‌కు పడమటి వైపున సాగుతున్న దాడికి విస్తరణగా జనరల్ ఎలాజార్ అభివర్ణించారు. ఇస్రాయిలీ సాయుధ శకటాలు, కాలువ రెండు గట్లమీద పురోగమిస్తున్నాయన్నారు.

ఈజిప్టు ప్రతినిధి మేజర్ జనరల్ ఎజ్జెద్దీన్ ముఖ్తార్ యీ 16 రోజుల యుద్ధాన్ని నిన్న ప్రప్రథమంగా సమీక్షించారు. కాలువ పడమటిగట్టున గల ఇస్రాయిలీ శిబిరం ఈజిప్టు భూభాగంలో 9.6 కిలోమీటర్లలో మాత్రమే వున్నదనీ, రెండుగా చీల్చివేయబడిన వంతెనపై వేలాది ఈజిప్టు సైనికులు దాడి చేస్తున్నారనీ జనరల్ పత్రికార్ తెలియజేశారు.

ఇస్రాయిలీల పురోగమనాన్ని ఈజిప్టు నిన్నటి ఒక సైనిక ప్రకటనలో ప్రప్రథమంగా ప్రస్తావించింది. ఈజిప్టు బలాల, 40 ఇస్రాయిలీ టాంకులను మూడు హెలికాప్టర్లతో సహా 9 ఇస్రాయిలీ విమానాలను ధ్వంసం చేశాయనీ, విమాన యుద్ధాలలో ముగ్గురు చోదకులను పట్టుకున్నాయనీ యీ ప్రకటన వెల్లడించింది.

సైనాయ్ యుద్ధంలో 2 వేల సైనికులు టాంకులు పాల్గొంటున్నట్లు ఈజిప్టు మధ్యప్రాచ్య వార్తాసంస్థ సైనిక ప్రతినిధి అబ్దుల్‌మగూర్ అయ్యూబా తెలియజేశారు. చరిత్రలో యిది బ్రహ్మాండమైన యుద్ధంగా నిలిచిపోతుందని యీ ప్రతినిధి అన్నారు.

సైనాయ్‌లోకి టాంకుల యితర భారీ ఆయుధాలను ఈజిప్టు పెద్ద ఎత్తున యింకా పంపుతూనే వున్నదని ఆయన చెప్పారు.

కైరో నష్టాలు

ఇది యిలావుండగా ఇస్రాయిల్ రిజర్వు షేబర్ జనరల్ పూజ్ నర్కిస్ విలేఖరులతో మాట్లాడుతూ, నిన్నటి నష్టాలతో కైరో యీ యుద్ధంలో యింతవరకు సుమారు 850 టాంకులను, సుమారు 210 విమానాలను నష్టపడ్డదని వెల్లడించారు.

పేట హరిజన రిజర్వుడు స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన ఒక పర్యాయం పార్లమెంటు సభ్యుడుగాను, మూడు దఫాలు శాసన సభ్యుడుగాను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికయ్యారు.

శ్రీ కాశీరామ్ మృతిపట్ల సూజ ముఖ్య మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు (మాజీ సంతాపం వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన చేశారు. ఆయన శ్రీ కాశీరామ్ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

శ్రీ కాశీరామ్ భౌతిక దేహాన్ని అంత్య క్రియల నిమిత్తం యివాళ నల్గొండకు తీసుకు వెళ్లారు.

'హార-కిరి'కి నిక్సన్ ఆయత్తం? రిపబ్లికన్ సెనెటర్ వ్యాఖ్య

వాషింగ్టన్, అక్టోబరు 22 "అధ్యక్షుడు నిక్సన్ రాజకీయంగా "హార—కిరి" (జపాన్ పద్ధతి ఆత్మహత్య) చేసుకోవాలనే నిట్టూరులతో వున్నట్లు కనిపిస్తున్నది 'వాటర్‌గేట్ ప్రాసిక్యూటర్ ఆర్చిబాల్డ్ కాక్స్‌ను బర్తరఫు చేసిన అమెరికన్ అధ్యక్షుని చర్యపై, అధ్యక్షుని పార్టీకే చెందిన రిపబ్లికన్ పార్టీ సెనెటర్ మార్క్ హాట్‌ఫీల్ చేసిన వ్యాఖ్యానం ఇది.

అధ్యక్షుని చర్యకు ఆగ్రహావేశాలు చెందిన దాదాపు 12 మంది కాంగ్రెస్ సభ్యులు ఆయనకు ఇంపీచ్‌మెంటుకు (కాంగ్రెస్‌చే విచారణకు) నిలుపాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ కొత్తదేమీ కాకపోయినా యింతమంది కోరటం యిదే ప్రథమం.

డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష పదవికి పోటీ చేసిన ఎడ్మండ్ ముస్కీ నిక్సన్ చర్యలు నియంతృత్వ ధోరణిలో వున్నాయనీ, ఆయనను ఇంపీచ్ చేసే వ్యవహారాన్ని ప్రతినిధుల సభ పరిశీలించవలసి వుందనీ అన్నారు.

డెమోక్రాటిక్ సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ 'శ్రీ నిక్సన్‌కు చట్టం అన్నా, ఆత్మసాక్షిగా వ్యవహరించే వ్యక్తి అన్నా గౌరవం లేదు. సుప్రీంకోర్టు అంటే భయపడుతున్న శ్రీ నిక్సన్ ఏ దారీ తోచక తెగించి చేసిన పని యిది' అని అన్నారు.

సెనెట్ వాటర్‌గేట్ కమిటీ అధ్యక్షుడు శామ్ ఇర్విన్ (డెమొక్రాట్) కాక్స్ బర్తరఫు చాల విషాదకరం అనీ, 'నా దేశం స్థితిని చూస్తుంటే చాల విచారం వేస్తున్నది' అనీ అన్నారు. కాక్స్ బర్తరఫుతో తమ కమిటీ, కోర్టులు చూచుకుంటాయి లెమ్మని వదలి వేయడలచిన విషయాలను సైతం విచారించ వలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.

శ్రీ నిక్సన్ ఏడల ఆది నుండీ కొంత సానుభూతితో వున్న డెమొక్రాటిక్ సెనెటర్ శ్రీ స్టూవర్ట్ సిమ్మింగ్టన్ సైతం 'ఇంపీచ్‌మెంటు జరిగే ప్రమాదం యిప్పుడు మరింత తీవ్రస్థాయి అందుకుంది' అని అన్నారు.

ప్రతినిధుల సభలో డెమొక్రాటిక్ పార్టీ వేస్ అండ్ మీన్స్ సభవారు ఇంపీచ్‌మెంటు విషయం తీవ్రంగా పరిశీలించాలని అన్నారు.

అధ్యక్షుని పార్టీ అయిన రిపబ్లికన్ పార్టీ సభ్యులు సెనెటర్ ఎడ్వర్డ్ బ్రూక్ ప్రతినిధుల సభలో రిపబ్లికన్ పార్టీ నాయకుడు జాన్ అండర్సన్ మున్నగువారు కూడ అధ్యక్షుని చర్యపై తమ అసంతృప్తి ప్రకటించారు.

ప్రాసిక్యూషన్ కొనసాగింపు

వాషింగ్టన్, అక్టోబరు 22: వాటర్‌గేట్ ప్రాసిక్యూటర్ ఆర్ చిబాల్డ్ కాక్స్‌ను అధ్యక్షుడు నిక్సన్ బర్తరఫు చేసినా, వాటర్‌గేట్ ఉదంతంతో సంబంధం గల వ్యక్తులకు వ్యతిరేకంగా గల ఆరోపణలు అన్నిటినీ పరిశీలించే కార్యక్రమాన్ని తాము కొనసాగించగలమని కాక్స్ కార్యాలయంలో ఆయనక్రింద ప్రాసిక్యూటర్లుగా పనిచేస్తున్న న్యాయవాదులు ప్రకటించారు.

'నేరాలను కొనసాగించటానికి విత్త ప్రయత్నం చేస్తున్నాం ఈ ఉదంతంలో ఎక్కడో ఒక ఘోరమైన నేరం జరిగింది. దానిపై ప్రాసిక్యూషన్ జరిపించటం మా లక్ష్యం' అని ఈ న్యాయవాదుల ప్రతినిధి శ్రీ జేమ్స్ డొయల్ అన్నారు.

'మా న్యాయవాదులందరూ మంగళవారం నాడు మామూలుగా పనికి వస్తారు' అని ఆయన గతరాత్రి అన్నారు. (అమెరికాలో ఈ రోజు సెలవు దినం)

శ్రీ కాక్స్‌ను బర్తరఫు చేసిన పిదప అధ్యక్షుడు నిక్సన్ వాటర్‌గేట్ దర్యాప్తు వ్యవహారాలను న్యాయశాఖకు తిరిగి అప్పగించాలని ఉత్తర్వు చేశారు.

ఈజిప్టు పరిశీలన

కైరో, అక్టోబరు 22: పశ్చిమాసియా పరిస్థితిని గురించిన భద్రతామండలి తీర్మానాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఈజిప్టు అధికారి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

ఈ అంశంపై నేడే ఒక ప్రకటన వెలువడట సంభవమని ఆయన అన్నారు.

కైదీల విడుదల కూడా వెంటనే జరుగాలని ఉభయులూ అన్నారు.

మధ్య ప్రాచ్యంలో యుద్ధం వల్ల అంతర్జాతీయ శాంతిని తీవ్రంగా భంగపరుస్తున్నదని శ్రీ మాలిక్ అన్నారు.

స్వల్ప వ్యవధిలో భద్రతా సంఘం సమావేశం ఏర్పాటు చేయబడినందున, స్థానిక కాలమానం ప్రకారం, రాత్రి 10గంటలకు ప్రారంభమైన చర్చలు సోమవారం తెల్లవారు జామువరకూ కొనసాగాయి.

అమెరికా విదేశాంగమంత్రి డా: కిస్సింజర్ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ భద్రతాసంఘం ముందు ఉంచవలసిన తీర్మానం ముసాయిదాపై అంగీకారానికి వచ్చినట్లు వార్త అందగానే అమెరికా, రష్యాలు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.

అగ్ర రాజ్యాలు రెండూ కలిసి చేసిన ఈ ప్రతిపాదన భద్రతా సంఘంలోని ఇతర సభ్యులకు పూర్తిగా ఆశ్చర్యాన్ని కలిగించింది. వారు క్షణాలమీద తమ ప్రభుత్వాలనుండి ఆదేశాలు పొందవలసిన పరిస్థితి ఏర్పడింది.

శాంతితో న్యాయం కూడా కలిసిరావాలి: శ్రీ సమర్ సేన్

భద్రతా మండలిలోనిసభ్యులు మాట్లాడడానికి ముందు సమితిలో భారత దేశంశాశ్వత ప్రతినిధి శ్రీ సమర్ సేన్ దారిచూపారు.

మండలిలోని ఇతర సభ్యులను సంప్రతించకుండా అగ్రరాజ్యాలు ఒక వప్పందానికి రావడం విచారకరమని ఆయన అన్నారు.

అగ్ర రాజ్యాల ప్రవర్తన చీనాప్రతినిధి శ్రీ హువాంగ్‌హువాకు, సూడాన్, ఇండోనేషియా ప్రతినిధులకు కూడా అసంతృప్తి కలిగించాయి.

వారివర్య మధ్యప్రాచ్యంలో నారి "కుమ్మక్కును" వెల్లడిస్తున్నదని శ్రీ హువాఅన్నారు. సభ్యుల మధ్య సంప్రదింపులకుఅవకాశంలేకుండా చేసినందుకు వారిని ఆయన నిందించారు.

ఈ తీర్మానం మధ్య ప్రాచ్యంలో శాంతిని తీసుకు రాగలదని తాము ఆశించడంలేదని, శ్రీ సేన్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

శాంతితోపాటు న్యాయం కూడా కలిసిరావాలని భారతదేశం ఎప్పుడూ అంటూనే ఉన్నదని, ఈ సందర్భంలో న్యాయం అంటే ఇస్రాయిల్ అక్రమణలో ఉన్న అరబ్ ప్రాంతాలను సంప్రదింపులకు ముందు ఇస్రాయిల్ ఖాళీ చేయడమేనని ఆయన అన్నారు.

రెండు విషయాలు సరిగా తెలియడం లేదన్నారు. వాటిలో ఒకటి యుద్ధరంగంలో సైనిక పరిస్థితి రెండవది మధ్య ప్రాచ్య సమస్యపై అగ్రరాజ్యాల రెంట మధ్యనుదిన ఒప్పందం వివరాలు — అని ఆయన పేర్కొన్నారు. ఈ వివరాలు సమీప భవిష్యత్తులో వెల్లడికాకపోవచ్చని ఆయన అన్నారు.

ఏమంటనా, రెండు అగ్రరాజ్యాలూ ఒక అంగీకారానికి వచ్చారు, ఏ కారణం వలనయినా గాని యుద్ధంలో పాల్గొంటున్న రెండు ప్రధాన పక్షాలు ఈ సంయుక్త తీర్మానానికి అంగీకరికచినట్లు కన్పిస్తున్నదని శ్రీ సేన్ చెప్పారు.

"దీనిని అంగీకరించటం తప్ప మనకు వేరే మార్గంలేదు. దీనికి ఒప్పుకోకపోతే మేము కొన్ని విషయాలు స్పష్టం చేయదలిచాము. 1967 సం. లో మండలి చేసిన తీర్మానం అమలు జరపటమంటే ఇజ్రాయిల్ తాను ఆక్రమించుకొన్న భూభాగాన్ని ఖాళీచేయక తప్పదు అనేది మొదటి విషయం. రెండవది—ఇస్రాయిల్‌కు ఒక సర్వ స్వతంత్రదేశంగా మనుగడ సాగించే హక్కు ఉన్నదనేది. తర్వాత పాలస్తీనా ప్రజల హక్కుల విషయంలో తగిన పరిష్కారం అంగీకరించబడాలి." అని శ్రీ సేన్ చెప్పారు.

తీర్మానాన్ని బ్రిటన్, ఫ్రాన్సులు బలపరిచాయి.

యుద్ధ విరమణానంతరం అన్ని పక్షాల మధ్య సంప్రదింపులు ఐక్యరాజ్య సమితిఅధ్వర్యంలో జరగాలని బ్రిటన్ ప్రతినిధి సర్ ఆలోనాల్డ్ మిట్ లండ్ కోరారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 22: ఈజిప్టు, సిరియా దూతలు మొన్న పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ బుట్టోకిలుసుకుని పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించిన విషయాలు గురించి మాట్లాడారని పాకిస్తాన్ రేడియో నిన్న ఉదయం ప్రకటించింది.

20 శాతం బోనస్ చెల్లించకపోతే సమ్మె

హైదరాబాదు, అక్టోబరు 22: 20 శాతం బోనస్ చెల్లించే ఒప్పందాన్ని యాజమాన్యం వారు ఉల్లంఘించినందుకు నిరసనగా నవంబరు 2న తేదీనుండి సమ్మె జరుపడానికి మోడరన్ బేకరీస్ ఉద్యోగులసంఘం నిర్ణయించింది. హైదరాబాదులో సమావేశం మొత్తంలోగల మోడరన్ బేకరీస్ తొమ్మిది విభాగాలలోనూ సమ్మె జరుగుతుందని సంఘం నాయకులు ఇక్కడ ప్రకటించారు.

మోడరన్ బేకరీస్ ఉద్యోగుల సంఘం హైదరాబాదు విభాగం సర్వ సభ్య సమావేశం మొన్న సాయంత్రం ఇక్కడ శ్రీ ఎస్. నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. బేకరీ ఉద్యోగుల అఖిల భారత సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ఎ. మాదవన్ మాట్లాడుతూ శాంతి యుతంగా కోర్కెల సాధనకు సమస్యా దేసిన కృషిని వివరించారు.

తొమ్మిది విభాగాలలో పనిచేసే కార్మికులకు 20 శాతం బోనస్ చెల్లించడానికి యాజమాన్యం అంగీకరించి, ఇప్పుడు ఒప్పందాన్ని మీరి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

బెంగుళూరు విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఆర్. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శ్రీ వి. ఎస్. కె. దామోదరన్ ప్రసంగిస్తూ, మొత్తం ఆయా ప్రదేశాలలోని యాజమాన్యాలు వెల్లడించారు.

శ్రీ టి. ఫ్రెడ్ ఎండన సమర్పణచేశారు.

శ్రీ కాశీరామ్ కాలధర్మం

హైదరాబాద్, అక్టోబరు 22: శాసన సభ్యుడు శ్రీ వి. కాశీరామ్ రాత్రి యిక్కడ శాసన సభ్యుల సౌధ నివాసగృహంలో స్వర్గస్థులైనారు. ఆయన మరణించే నాటికి 67 సంవత్సరాలు. ఆయనకు యిద్దరు భార్యలు, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

శ్రీ కాశీరామ్, నల్గొండజిల్లా రామన్నపేట హరిజన రిజర్వుడు స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన ఒక పర్యాయం పార్లమెంటు సభ్యుడుగాను, మూడు దఫాలు శాసన సభ్యుడుగాను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికయ్యారు.

తప్పక చూడండి!
దేవుడు చేసిన మనుషులు
కథ-దర్శకత్వం: హనుమంతరావు
సంగీతం: వీరమాచంద్రరావు
ఛాయాగ్రహణం: జి. ఆర్. శేషగిరిరావు
తెలుగు చిత్రాల స్థాయిని పెంచిన మహోజ్జ్వల వర్ణచిత్రం!
నానా అవస్థపడి అమ్మ మందుకోసం డబ్బులు మిగిలిస్తే... అది తీసుకు పోతావా?
నేనూ మందు తాగడానికే కనే తీసుకెళ్లింది!
నిర్మాత: అరకరామ

మరణం

మా తండ్రి
దివ్యకోలు మల్లయ్య గారు
సోమవారము 15—10—73 తేదీన స్వర్గస్థులైనారు. పెద్దకర్మ సోమవారము 29.10.73 తేదీన బొల్లపరం. (పత్తినవల్లి తాలూకా, గుంటూరు జిల్లా) నందు జరుగును.

దివ్యకోలు పిచ్చయ్య,
కుమారుడు

గంటల పంచాంగం

సమాదినేని అశ్వయుజ బహుళ ద్వాదశి
1973 అక్టోబరు 23 మంగళవారం
బహుళ ద్వాదశి ప. 9-30
ఉ. ప. రా. 3-16, వర్జ్యం
ప. 10-32 ల 12-08 కు.
1973 అక్టోబరు 24 బుధవారం
బహుళ త్రయోదశి ప. 8-50,
హస్త రా. 3-33 వర్జ్యం
ప. 11-46 ల 1-23 కు.

కీ॥శే॥ శంఖు వేణుగోపాల్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఉతులేయి యోనరింగా
బలమగు జ్ఞాపియను అవ మువంబువకగు ద
పొరయుటకు నవి పేయుకునిన
మహాయనుము కలదు దర్శనవలుల కెల్లన
సమోదరతుము)

సమాదినేని సం. అశ్వయుజ బహుళ ద్వాదశి
మంగళవారం

శ్రీ నిక్సన్ చేతలు

కొన్ని పాశ్చాత్య దేశాలు, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రజాస్వామ్య సాంప్రదాయాలు క్రమంగా కాడుకలకి వచ్చాయి. (ఈ సాంప్రదాయాలని ఏ మాత్రం అనుసరించనివారు కూడా తాము పాలించే దేశాలని మాటలలోనయినా ప్రజాస్వామ్యాలుగా వర్ణించి, తాము తమ ప్రజలకి కొన్నిరకాల స్వేచ్ఛ కల్పిస్తున్నట్టు చెప్పుకొనటం వారు కలుపుతం ప్రజాస్వామ్యానికి ఇచ్చే విలువని తెలియచేస్తుంది.) ఆధునిక ప్రపంచంలో జరుగుతున్న విప్లవకర పరిణతికి ఈ దేశాలే ప్రమాణాలుగా స్వీకరింపబడుతున్నాయన బంలో సందేహం లేదు. వాటిని అనుకరిస్తున్న జపాన్‌తో బాటు ఈ దేశాలు సాధించిన అభివృద్ధిని ఇతర దేశాలు సాధించలేకపోతున్నాయి. ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలు ప్రపంచంలో కెల్లా అత్యధికమయినవని. ప్రపంచ యుద్ధంలో విందరో నిగ్రహంతలని బలపరిచిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు అంతరిక్షానికి రాజకీయాలలో ప్రజాస్వామ్య సిద్ధాంతాలకి ఇవేవలి వరకూ అరని దెబ్బ తగులలేదనిపిస్తుంది. శ్రీ రిచర్డ్ నిక్సన్ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఆందోళనని కలిగించే ధోరణులు కొన్ని బయట పడటం మొదలు పెట్టాయి. కొందరు 'నమ్మకమయిన సహచరుల' సహాయంతో (అని ఊహించవలసి వస్తుంది) శ్రీ నిక్సన్ విదేశ వ్యవహారాలలో పంతా పద్ధతులని అనుసరించటం మొదలు పెట్టారు. భయంకరమయిన వియత్నామ్ యుద్ధం నిరమణ సందర్భంలో ఆయన సాన్నిహిత్య దూత శ్రీ కిసింజర్ సయాణాలు విందరికో వినోదం కలిగించే చమత్కారాలకి సమస్తువు అయ్యాయి. సోవియట్ యూనియన్ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కమ్యూనిస్టు రాజ్యాల మధ్య కలహాలు ఏవిధంగా తమకి అనుకూలమయితే ఆ విధంగా ఉపాయాలు పని చెయ్యలేదంటే అతిశయోక్తి కానేరదు. కాని, శ్రీ నిక్సన్ వంటి వ్యక్తులకి ఇది తెలుసుకొనటం తేలిక కాకపోవచ్చు. ఆయన 'వాటర్‌గేట్ వ్యవహారం'లో చూపిస్తూ వచ్చిన ధోరణి ఈ అనుమానాన్ని మరింత బలపరుస్తుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు తమ విట్నాం—జనరల్‌నీ, ఆయన డిప్యూటీనీ, వాటర్‌గేట్ వ్యవహారంలో 'ప్రాసిక్యూటరు'గా పని చేస్తున్న ఆర్చిబాల్డ్ కాక్స్‌ని ఉద్యోగంలో నుండి తొలగించారు. వాటర్‌గేట్‌కి సంబంధించిన టేపులూ, నోట్సూ, మెమొరాండమ్‌లూ విడుదల చెయ్యటానికి శ్రీ నిక్సన్ ఇష్టపడటం లేదు. తమ ఇష్టానికి విరుద్ధంగా వచ్చినందుకు పనివారిని ఆయన తొలగించారు. తమ అధ్యక్షుడు చేసిన పనులని విందరో అమెరికా ప్రముఖులు ఖండిస్తున్నారు. ఆయనని శాసన సభలలో ఖండించటానికి సన్నాహాలు మొదలవుతున్నాయిట. శ్రీ నిక్సన్ భవిష్యత్తు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఉంటూ వచ్చిన ప్రజాస్వామ్య వ్యవస్థ భవిష్యత్తుకి ముడిపడి ఉండంటే అత్యదూరం కాదు. ఇంత కాలం నిలిచిన వ్యవస్థ ఇటువంటి వ్యక్తి ప్రయోజనాల కోసం చెడిపోవటం విషాదం కలిగిస్తుంది.

బాంగ్లాదేశ్, పాకిస్తాన్ జాతీయుల పరస్పర సమగ్ర పథకం

ఢాకా, అక్టోబరు 21 : బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల మధ్య ఆయా దేశాలలో ఇరుక్కుని పోయిన వారిని వారివారి స్వదేశాలకు పంపే కార్యక్రమాన్ని త్వరితం చేయటానికి ఒక కొత్త సమగ్ర పథకము రూపొందించబడింది.

మొదటి దశ కార్యక్రమంలో గడించిన అనుభవం పురస్కరించుకొని పూర్వపు పథకము సంస్కరించబడిందని సమితి హైకమీషన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రపంచంలో కనివినీ ఎరుగని ఈ పరిణామ కార్యక్రమంలో పాల్గొనటకు వివిధ దేశాల నుండి ఎక్కువగా విమానాలు, నౌకలు లభ్యం కానున్నట్లు, ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆరునెలల్లో పూర్తి కావలసి వుంది.

ఇంతవరకు 24 వేల మంది బంగాలీలు, పాకిస్తానీయులు వారి వారి స్వస్థానాలకు పంపించటం జరిగింది. వీరిలో 16,500 మంది బెంగాలీలు వున్నారు. మిగిలిన వారు పాకిస్తానీయులు.

వైద్యపరిశోధనాసంస్థ డైరెక్టరుగా డా॥ గోపాలన్ నియామకం

హైదరాబాదు, అక్టోబరు 21 : భారతీయ వైద్య పరిశోధన సంస్థ డైరెక్టర్‌జనరల్‌గా డా. సి.గోపాలన్ నియమితులయినారు. వీరు ఇంతవరకు ఇక్కడ జాతీయ పోషకాహారసంస్థ డైరెక్టరుగా పనిచేస్తున్నారు.

డా. గోపాలన్ ప్రఖ్యాతవైద్యశాస్త్ర వేత్త. వీరు ఏడేళ్లుగా జాతీయ పోషకాహార సంస్థ డైరెక్టరుగా ఉంటున్నారు. ఆయన కాలంలో ఈ సంస్థ అంతర్జాతీయ పరిశోధనా, శిక్షణ సంస్థగా అభివృద్ధి చెంది ప్రఖ్యాతిగాంచింది.

వెలూరు ఆసుపత్రిలో శ్రీ ఎ. కె. గోపాలన్

వెల్లూరు, అక్టోబరు 21 : లోక్‌సభలో పార్లమెంటరీ పక్ష నాయకుడు శ్రీ ఎ.కె. గోపాలన్ ఇక్కడి క్రిస్టియన్ వైద్యకళాశాల ఆసుపత్రిలో చేరారు. మూత్ర కోశంలో ఏదో అవరోధం ఏర్పడగా చికిత్సకై ఆయన ఇక్కడికి వచ్చారు.

పోలీసు దమన చర్యలపై కేరళ శాసనసభలో చర్చ

త్రివేండ్రం, అక్టోబరు 22: కేరళలో పోలీసుల దమన చర్యలు' పై శాసనసభా సభలో నేడు రెండు రోజుల చర్చ ప్రారంభమైంది.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ వి. ఎస్. అచ్యుతానందన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

రాష్ట్రంలో పాలక పక్షాలవారు ఫాసిస్టు విధానాలు అనుసరిస్తున్నారని, తమ ప్రయోజనాల నెరవేర్చుకునేందుకు వారు పోలీసులను వినియోగిస్తున్నారని తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆయన అన్నారు. పోలీసులుకూడా ప్రభుత్వ రక్షణ లభిస్తుందనే దృష్టితో ప్రజలపై దమనచర్యలు కొనసాగిస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు.

కేరళ యువతులకు వారంపాటు రిమాండు

పూనా, అక్టోబరు 22: శుక్రవారం నాడు బోర్‌వాలావద్ద నిర్బంధంలోకి తీసుకున్న 29 మంది కేరళ యువతులను, ఆ బృందం నాయకుడు కె. పి. ఎం. నయనను పోలీసులు విన్న ఇక్కడ స్పెషల్ జుడిషియల్ మేజిస్ట్రేటు ముందు హాజరుపరిచారు. ఈ ముద్దాయిలందరి వారం రోజులపాటు రిమాండులో వుంచవలసిందిగా మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

ఈ యువతులను దురుద్దేశంతో పశ్చిమ ఆసియా దేశాలకు రవాణా చేసేందుకు బొంబాయి తీసుకొని వెళ్తున్నారని అధికారులు అనుమానించి నిర్బంధించారనేది పాత్రికులకు తెల్సింది.

నందలూరు ఆలయంలో దేవీ విగ్రహం దొంగతనం

నందలూరు, అక్టోబరు 22: ఇక్కడ శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయంలో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. పంచ లోహాలతో చేయబడిన అమ్మవారి విగ్రహం అపహరింపబడింది.

స్థానిక పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

షట్ సూత్ర పథకం: దాని అంతరార్థం

దేశంలో నడుస్తున్న ఆందోళనకి దృష్టాంత

స్థానిక పరిధిని పెంచి ఒక మేరకు నిర్మాణం చక్కని తప్పదు. అది కొన్ని జిల్లాల కూటమి కావచ్చు, ఒక జిల్లా కావచ్చు, లేదా కొన్ని ఉద్యోగాల కొరకు పూర్తి రాష్ట్రమే ఒకే యూనిట్ (విభాగము) గావచ్చు. ఈ వివరాలు ఒకే సిద్ధాంతము ప్రకారము ఆయా ఉద్యోగాలకు సంబంధించి నిర్ణయించడం జరుగుతుంది. ఈ రోజు కూడా ప్రతి ఉద్యోగానికి రాష్ట్ర మంతా ఏకరూపం లేదు. అనేక ఉద్యోగాలు కొన్ని స్థానిక ప్రాంతాల వరకు పరిమితమయి వున్నాయి. కాబట్టి వాస్తవానికి షట్సూత్ర పథకంలో ఇదివరకు అమలులో ఉన్న పద్ధతిని విస్తరించడం జరిగింది. పరిక్రాంత సూత్రాన్ని దేనినీ తెప్పిపెట్టలేదు.

అయితే విధానమంతా జరిగేప్పుడు స్థానికులకు ఇబ్బందికలిగిస్తే (ప్రివెన్సు) గూర్చి చట్ట రీత్యా సమ్మతమైన పరిస్థితిని రూపొందించి అమలు చేయడానికని రాజ్యాంగాన్ని సవరణ చెయ్యడంతోటి మొదటి పని జరుగుతోంది. ఈ స్థానిక అభ్యర్థులకు, నాటికి మారు పాత్ర ఉద్యోగాలు ప్రవేశించడం జరుగలేదు. కొంతభాగం అందరికీ అందుబాటులో ఉండడం కూడా జరుగుతూ వున్నది. ఈ శాఖల నిర్ణయం కూడా ఉభయ ప్రాంతాలవారు సర్వ సమ్మతంగా చేసుకోగల్గుతారు. అందుకని ఈ వివరాలను బట్టి చూస్తే జిల్లాల వారీగా— ఎక్కడి వారిని అక్కడ దిగ్బంధనచెయ్యడం జరుగుతుందనడం అయిదార్థం కాదు. అన్ని జిల్లాల్లోను ఉద్యోగాలలో కొంత శాతం అందరికీ దొరకడానికి అవకాశం వుంది. కాబట్టి ఇలాంటి దిగ్బంధన జరుగుతుందని వాదించడం సబబు గాదు.

ఇదివరలో తెలంగాణా ప్రాంతీయ సంఘం వారికి ఉద్యోగులను గురించిన అధికారాలు ఇచ్చేటప్పుడు ఇవ్వడం జరిగింది. తత్సమ్యమైన అధికారాలు ఆంధ్ర ప్రాంతంలో ఏ సంఘానికీ ఇవ్వడం జరుగలేదు. దీనివల్ల ఉద్యోగులలో ప్రాంతీయతత్వం, వైషమ్యం ప్రబలడానికి అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా పండల వేల కేసులు హైకోర్టు, సుప్రీంకోర్టులలో వెయ్యడం, వాటిపైన వచ్చే నిర్ణయాలను బట్టి ఉద్యోగ బృందంలో రకరకాల అలజడులు బయలుదేరడం— ఇలాంటి అవాంఛనీయ పరిస్థితులు పదేపదే ఏర్పడుతూ వచ్చాయి. ఈ పరిస్థితి పట్టిస్తేనే పరిపాలనా యంత్రాంగానికి దోహదం చేసేదిగాదు.

అంతేగాక ఒకే ప్రాంతానికి చెందిన సంఘానికి ప్రభుత్వోద్యోగుల విషయంలో అధికారాలు ఇవ్వడం వల్ల వికట్టన భావం ఉదయించడానికి ఆస్కారంఉన్నది. కాబట్టి ఉద్యోగులకు సంబంధించిన వ్యవహారాన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయించడానికి ఒక ఉన్నతాధికార ట్రిబ్యునల్ ఏర్పాటు చెయ్యడం చాలా సమంజసమైన నిర్ణయం. దీనివల్ల ఉద్యోగుల వాక్కులకు సంబంధించిన వ్యవహారాలు సత్వరంగా, సక్రమంగా నిర్ణయించబడటమే గాక హైకోర్టు, సుప్రీం కోర్టులకు ఈవూడు చెయ్యవలసి వస్తున్న పరిశీలనాకార్యభారం చాలా వరకు తగ్గుతుంది. కేవలం వ్యయశాస్త్రానికి సంబంధించిన సాంకేతిక విషయాలు ఉదయించినప్పుడు మాత్రమే హైకోర్టు, సుప్రీం కోర్టు వారి ప్రవేశం ఇక మీద వస్తుంది.

తెలంగాణా ప్రాంతీయ సంఘం తెలంగాణా ప్రాంతం వెనుకబడినదనే ప్రతిపదికపైన ఏర్పాటైనది. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలు గూడ వెనుకబడివున్నాయన్న సత్యాన్ని గుర్తించిన వెంటనే ఒక ప్రాంతానికి గాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి మండలి ఏర్పాటు చెయ్యడం సబబైన విషయం. దీనిని షట్సూత్ర పథకంలో అంగీకరించడం జరిగింది. ఈ అభివృద్ధి మండలి చుట్టూ ఉపసంఘాలు ఆయా ప్రాంతాల లోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా అక్కడి అభివృద్ధి సమస్యలను పరిశీలించి తగినసిఫారసులుచెయ్యడం, వాటి పైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

అభివృద్ధి విషయంలో వెనుకబడిన ప్రాంతం రాష్ట్రంలో ఎక్కడ ఉన్నప్పటికీ దానికి సమానమైన వ్యాయం సమకూర్చడం షట్సూత్ర పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

పెద్ద ప్రాజెక్టులనే వాటిలో ఏ ప్రాజెక్టు ఆ ప్రాజెక్టుకు ఉద్యోగులను చేర్చుకోవడం అనేది లేదు. అంతా ఆయా శాఖల ద్వారానే నియామకం జరుగుతోంది. రేపటి పరిస్థితులలో ఈ ప్రశ్నకు సరియైన పరిష్కారం ఉభయ ప్రాంతాల ప్రతినిధులు చర్చించి నిర్ణయించవచ్చు. ఇపుడు పరిష్కరించజాలని సమస్య అని భావించనవసరం లేదు.

(అయిపోయింది.)

మాజీ ముఖ్యమంత్రి
శ్రీ పి.వి. నరసింహారావు

ఓడింది. ముఖ్యంగా పండల వేల కేసులు హైకోర్టు, సుప్రీంకోర్టులలో వెయ్యడం, వాటిపైన వచ్చే నిర్ణయాలను బట్టి ఉద్యోగ బృందంలో రకరకాల అలజడులు బయలుదేరడం— ఇలాంటి అవాంఛనీయ పరిస్థితులు పదేపదే ఏర్పడుతూ వచ్చాయి. ఈ పరిస్థితి పట్టిస్తేనే పరిపాలనా యంత్రాంగానికి దోహదం చేసేదిగాదు.

అంతేగాక ఒకే ప్రాంతానికి చెందిన సంఘానికి ప్రభుత్వోద్యోగుల విషయంలో అధికారాలు ఇవ్వడం వల్ల వికట్టన భావం ఉదయించడానికి ఆస్కారంఉన్నది. కాబట్టి ఉద్యోగులకు సంబంధించిన వ్యవహారాన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయించడానికి ఒక ఉన్నతాధికార ట్రిబ్యునల్ ఏర్పాటు చెయ్యడం చాలా సమంజసమైన నిర్ణయం. దీనివల్ల ఉద్యోగుల వాక్కులకు సంబంధించిన వ్యవహారాలు సత్వరంగా, సక్రమంగా నిర్ణయించబడటమే గాక హైకోర్టు, సుప్రీం కోర్టులకు ఈవూడు చెయ్యవలసి వస్తున్న పరిశీలనాకార్యభారం చాలా వరకు తగ్గుతుంది. కేవలం వ్యయశాస్త్రానికి సంబంధించిన సాంకేతిక విషయాలు ఉదయించినప్పుడు మాత్రమే హైకోర్టు, సుప్రీం కోర్టు వారి ప్రవేశం ఇక మీద వస్తుంది.

తెలంగాణా ప్రాంతీయ సంఘం తెలంగాణా ప్రాంతం వెనుకబడినదనే ప్రతిపదికపైన ఏర్పాటైనది. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలు గూడ వెనుకబడివున్నాయన్న సత్యాన్ని గుర్తించిన వెంటనే ఒక ప్రాంతానికి గాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి మండలి ఏర్పాటు చెయ్యడం సబబైన విషయం. దీనిని షట్సూత్ర పథకంలో అంగీకరించడం జరిగింది. ఈ అభివృద్ధి మండలి చుట్టూ ఉపసంఘాలు ఆయా ప్రాంతాల లోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా అక్కడి అభివృద్ధి సమస్యలను పరిశీలించి తగినసిఫారసులుచెయ్యడం, వాటి పైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

అభివృద్ధి విషయంలో వెనుకబడిన ప్రాంతం రాష్ట్రంలో ఎక్కడ ఉన్నప్పటికీ దానికి సమానమైన వ్యాయం సమకూర్చడం షట్సూత్ర పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

పెద్ద ప్రాజెక్టులనే వాటిలో ఏ ప్రాజెక్టు ఆ ప్రాజెక్టుకు ఉద్యోగులను చేర్చుకోవడం అనేది లేదు. అంతా ఆయా శాఖల ద్వారానే నియామకం జరుగుతోంది. రేపటి పరిస్థితులలో ఈ ప్రశ్నకు సరియైన పరిష్కారం ఉభయ ప్రాంతాల ప్రతినిధులు చర్చించి నిర్ణయించవచ్చు. ఇపుడు పరిష్కరించజాలని సమస్య అని భావించనవసరం లేదు.

(అయిపోయింది.)

ఢిల్లీ పథకం ముక్కోటి ఆంధ్రుల ప్రయోజనాలకు భంగకరం: గుంటూరు న్యాయవాదుల సమావేశం తీర్మానం

విజయవాడ, అక్టోబరు 22: ఆరు సూత్రాల పథకాన్ని తిరస్కరించి, ఏన్ని గుంటూరులో జరిగిన ఆంధ్ర న్యాయవాదుల సమావేశం తీర్మానించింది. ఈ పథకం ముక్కోటి ఆంధ్రుల ప్రయోజనాలకు భంగకరి అని ఆ తీర్మానం పేర్కొన్నది.

ఈ తీర్మానాన్ని ఆంధ్ర న్యాయవాదుల కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ బి. మురళీ మోహన్ పత్రికలకు విడుదల చేశారు.

పాలకపక్షంలో అనైక్యతకు దారితీసిన పరిణామాన్ని తొలగించేందుకు సూత్రాలు ఆరు సూత్రాల పథకం రూపొందించబడిందని, నిజం ప్రయోజనాలను అది పట్టించుకోలేదని ఆ తీర్మానం తెలియచేసింది.

ఆంధ్ర సమస్య పరిష్కారానికి రాష్ట్ర విభజన ఒక్కటే మార్గమని ఆ సమావేశం నొక్కివక్కాణించింది.

భారత ప్రధాన న్యాయమూర్తి సియా సుకిలో ముగ్గురు సీనియర్ న్యాయమూర్తులను తోసిరాజన్నందుకు, కేంద్ర ప్రభుత్వ గొప్పతనాన్ని ప్రధాన న్యాయమూర్తి సియా సుకిలో ముగ్గురు సీనియర్ న్యాయమూర్తులను తోసిరాజన్నందుకు, కేంద్ర ప్రభుత్వ గొప్పతనాన్ని ప్రధాన న్యాయమూర్తి వారిని ఉపయోగించుకోడాన్ని విమర్శిస్తూ కూడా తీర్మానాలు చేయడం జరిగింది.

ఆంధ్ర పార్టీలు కాంగ్రెస్ వాదులు, ఆరు సూత్రాల పథకాన్ని ఆమోదించడం, ఆంధ్రులను పూర్తిగా మోసగించడంగా ఈ సమావేశం అభివర్ణించింది.

ప్రజా ప్రతినిధులు ప్రజాప్రయోజనాన్ని ప్రతిబింబించని సందర్భాలలో వారిని ప్రజా ప్రతినిధ్యం నుంచి తొలగించేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని కూడా ఈ సమావేశం కోరింది. అట్టి చర్య మాత్రమే భారతీయులకు ప్రజాస్వామ్యాన్ని సురక్షితం చేయగలదని పేర్కొన్నది.

పార్టీలు అందోళనలో పాల్గొన్నవారిపై బనాయించిన కేసులు ఉపసంహరించాలని, కనీసం రాష్ట్ర పభుత్వం ఉపసంహరించాలని, కడప కార్యకర్తలపై న్యాయవిచారణ నిమిత్తం వెంటనే సరం చేసి అధికారులను శిక్షించాలని కోరింది.

త్వరలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు వీలుగా ఉద్యమ కార్యక్రమం ఒకటిని రూపొందించేందుకు సమగ్ర కార్యక్రమం సమావేశం ఏర్పాటు చేయాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ఆంధ్ర న్యాయవాదుల సమాన్య నియమావళిని ఈ సమావేశం ఆమోదించింది.

శ్రీ ఎన్. వి. ఎల్ నరసింహారావు సమాన్య అధ్యక్షునిగాను, శ్రీ కర్నాటి రామమోహనరావును కార్యదర్శిగాను ఎన్నుకున్నారు.

ఆంధ్ర రాష్ట్ర సాధనలో అక్షణ కార్యక్రమంగా ప్రజా ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసిన మరుసటిదినం (కోర్టులు) పనిచేసే రోజు) న్యాయవాదులందరూ కోర్టులను బహిష్కరించాలని ఈ సమావేశం కోరింది.

'స్థానిక' పదానికి కేంద్రం వివరణ: శ్రీ కేశవరావు విమర్శ

"స్థానిక అభ్యర్థి" అన్న పదానికి కేంద్రం ఇచ్చిన వివరణను యువజన కాంగ్రెస్ నాయకుడు, రాష్ట్ర కమిటీ సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ కె. కేశవరావు విమర్శించారు.

రెండేళ్ల ఆ ప్రాంతంలో నివసిస్తున్నవారు స్థానికులవడం "స్థానిక" సూత్రాన్ని అపహాస్యం పాలు చేయడమేనని ఆయన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆ సూత్రాన్ని రూపొందించిన నాయకులు ఆ ప్రాంతంలో నివేళ్లు నివుకోడంగాని, ఉండటంగాని చేసినవారే "స్థానికులు"గా పరిగణింపబడతారని వెలువడుతుందా కేంద్రం ఈ వివరణ ఇవ్వడం చిత్రంగా ఉందన్నారు.

రాష్ట్రంలో ఇతరులకు నానికరంగాని తమకుగల రక్షణలను ఇలా తొలగించే పథకాన్ని తెలంగాణా యువకులు సహించలేరని ఆయన అన్నారు. ఆరు సూత్రాల పథకాన్ని బలపరచేముందు విద్యార్థులు ఇక నూతనంగా ఆలోచించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

కేంద్రం వివరణను 12 మంది విద్యార్థి నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు.

జై ఆంధ్ర రాష్ట్ర ద్వితీయ మహాసభలు

విజయవాడ, అక్టోబరు 22: జై ఆంధ్ర రాష్ట్ర ద్వితీయ మహాసభలకు ఏర్పాట్లు సర్దార్ గౌతు లచ్చన్న, కొమరగిరి కృష్ణమోహనరావుల పర్యవేక్షణలో మరుకుగా కొనసాగుతున్నాయి. ఈ మహాసభలో పాల్గొనేందుకు ప్రత్యేకంగా వివిధ పార్టీలకు చెందిన సర్వశ్రీ అశోక్ మెహతా, ఏ. బి. వాజపాయి, పీలూమోడి, జార్జ్ ఫెర్నాండెజ్‌లు విచ్చేస్తున్నారు. డి. యం.కె. ముఖ్యులిగా వారికి కూడా ఆహ్వానములు సంపబడ్డాయి. ఈ మహాసభలో విద్యార్థులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఉద్యోగుల సంఘములు, వివిధ యువజన సంస్థలు, వ్యాపార సంస్థల ప్రతినిధులు వెయ్యిమంది వరకూ పాల్గొంటారని తెలుస్తున్నది.

ఆజాద్ హింద్ ఫౌజ్ 30 వ వార్షికోత్సవం

బొంబాయి, అక్టోబరు 22 : ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటై 30 ఆండ్లు నిండిన సందర్భంగా నిన్న ఛత్రపతి శివాజీ పార్కులో ఒక సభలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను పలువురు అభినందించారు.

గతంలో స్వాతంత్ర్యయోధుల సంఘం ఏర్పాటుచేసిన ఈ సభలో మాట్లాడుతూ "నేతాజీ దూరదృష్టిగల వ్యక్తి" అని ఆజాద్ హింద్ ఫౌజులో ఉన్నతస్థాయి నిర్వాహకుడిగా పనిచేసిన కేంద్ర పరిపాలన మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ పేర్కొన్నారు. తరువాతి కాలంలో జరిగిన పెక్కు సంఘటనలలో కొన్నేళ్లు ముందుగా, నేతాజీ చెప్పినట్లు గానే జరిగాయని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యయోధుల పింఛనులక్కై వచ్చిన వేలకొంది దరఖాస్తు లను సానుభూతితో పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

నేతాజీ ఏర్పాటుచేసిన తాత్కాలిక ప్రభుత్వంలో ప్రచార శాఖ మంత్రిగా పనిచేసిన శ్రీ ఎస్, ఎ, అయ్యర్, పార్లమెంటు సభ్యుడు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన శ్రీ ఎం. ఆర్. వ్యాస్ కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

ఇతర భాషలవారి హిందీ రచనలకు బహుమతులు

న్యూఢిల్లీ, అక్టోబరు 22 : హిందీ మాట్లాడని ప్రాంతాలలో, హిందీలో రచనలు చేసేవారిని ప్రోత్సహించేందుకు కేంద్రవిద్య, సాంఘీకసంక్షేమ మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్న పథకంక్రింద 13 మంది రచయితలకు అవార్డులు బహూకరించబడ్డాయి.

కుమారి అన్నపూర్ణ, శ్రీమతి విజయ జోషీ, డా. లాక్ష్మీయుపేట్కి, డా. శివన్ కృష్ణరాయన మొదటిబహుమతి రూ 1000 పొందుతారు.

డా. వి. శ్రీనివాసాచార్య, శ్రీమతి సరస్వతీ రామనాథ్, డా. నరోజినీమహిషి, డా. పి. వి. విజయన్, శ్రీయుతులు పి. జి. కామత్, మోతీలాల్ జోత్వాని, లోకనాథ్ భారతి, మోతీలాల్ టక్కు, ప్రతాప్‌కుమార్‌కు తలొక బహుమతి రూ 500 లభిస్తుంది.

అమరనాడు ప్రభుత్వ లోడ్డు రవాణా శాఖవారు 26వ తేదినుంచి మదరాసు—తిరువేంద్రం మధ్య సూపర్ లైట్‌నింగ్ ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుపుతారు.

రాజస్థాన్‌లో మిర్దాను గద్దె ఎక్కించేందుకు తీవ్రయత్నాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 22 : రాజస్థాన్ కాంగ్రెస్ శాసనసభా పక్షం కీ. శే. బర్కతుల్లాఖాన్ స్థానే కొత్త నాయకుణ్ణి ఎన్నుకునే నిమిత్తం రేపు జైపూర్‌లో సమావేశం కానున్నది.

ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరకతం చంద్రశేఖర్, ఈ సమావేశానికి హాజరు కాగలరు. అవసరమనుకుంటే అధిష్ఠాన వర్గం వారు శ్రీ స్వరన్‌సింగ్‌ను కూడా ఈ సమావేశానికి పంపవచ్చని తెలుస్తున్నది.

గుజరాత్ నాయకుని ఎన్నిక జరిగిన పద్ధతిలోనే రాజస్థాన్ నాయకుని ఎన్నిక కూడ జరిపించాలని నిర్ణయించారు. అంటే శాసనసభ్యులను నాయకత్వానికి తమకు నచ్చిన పేరును సూచించమని కోరటం జరుగుతుంది. ఈ పద్ధతిని అనుసరించటం వల్ల కేంద్ర మంత్రి శ్రీ రామ్‌నివాస్ మీర్దా రాజస్థాన్ నాయకత్వానికి పోటీ చేసే నిమిత్తం అధిష్ఠాన వర్గం అనుమతిని అర్థించవలసిన పని లేకుండా పోతుంది.

కొత్త నాయకుని ఎన్నికను ఏకగ్రీవంగా జరిపించటానికి జరుగుతున్న ప్రయత్నాలు విఫలమైతే, ఎక్కువ మంది లెజిస్లేటర్ల మద్దతు పొందిన వ్యక్తిని పార్టీ నాయకుడుగా, ముఖ్యమంత్రిగా ప్రతిష్ఠించి అతని తరువాత ఎక్కువ వోట్లు సంపాదించిన వ్యక్తిని ఉపముఖ్యమంత్రిని చేయాలనే సూచన ఒకటి ప్రచారంలో వుంది.

నాయకత్వానికి పోటీ పడుతున్న ఇద్దరిలో ఒకరైన తాత్కాలిక ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్‌జోషికి శాసనసభ్యులలో అధిక బలం వుందని చెప్పబడుతున్నా పలుకుబడి గల కొందరు రాష్ట్ర నాయకులు, కొందరు కేంద్ర నాయకులూ ఎలాగైనా కేంద్ర మంత్రి శ్రీ ఆర్. ఎస్. మీర్దాను ఎన్నికలోనింపాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. మీర్దా అనుచరులు కొందరు తమకు ప్రధానమంత్రి ఆశీర్వచనాలు వున్నాయని బాహాటంగానే చెప్పుకుంటున్నారు.

పూర్వ ముఖ్యమంత్రి, ప్రస్తుత మైసూరు గవర్నరూ అయిన శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాకు అత్యంత సన్నిహితుడుగా అందరూ ఎరిగిన శ్రీ జోషికి 82 మంది లెజిస్లేటర్ల మద్దతు వుందనీ, శ్రీ మీర్దాను బలపరచే వారు 48 కన్న లేరని రాజస్థాన్ వెళ్ళి శాసన సభ్యులను కలుసుకొని వారి అభిప్రాయాలు విని ఢిల్లీకి తిరిగి వచ్చిన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీమతి చంద్రశేఖర్ కూడ అధిష్ఠానవర్గానికి నివేదించారని తెలుస్తున్నది.

శ్రీ మీర్దా గతరాత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు డా. శర్మను కలుసుకున్నారు. అంతకుముందు రాజస్థాన్ వ్యవహారంపై డా. శర్మ, శ్రీమతి గాంధి, శ్రీ స్వరన్‌సింగ్, శ్రీ దీక్షిత్‌ల మధ్య మంతనాలు జరిగాయి. అధిష్ఠానవర్గం పిలుపుపై శ్రీ జోషి నేడిక్కడికి వస్తారు.

ఉత్తరప్రదేశ్ నాయకత్వం; త్రిపాఠీతో కాంగ్రెస్ అధ్యక్షుని మంతనాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 22: కాంగ్రెస్ అధ్యక్షుడు డా. ఎస్. డి. శర్మ నిన్న ఉత్తర ప్రదేశ్ పూర్వ ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీని కలుసుకొని రాష్ట్ర నాయకత్వం సమస్య ను గురించి, రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికలలో పార్టీ విజయావకాశాలను గురించీ మంతనాలు జరిపారు.

శ్రీ త్రిపాఠీని కలుసుకోబోయేముందు డా. శర్మ ప్రధానమంత్రిని కలుసుకున్నారు. ఆ తరువాత కేంద్ర కమ్యూనికేషన్లమంత్రి శ్రీ పి. వి. ఎస్. జయగుణ డా. శర్మను కలుసుకున్నారు.

ఉత్తరప్రదేశ్ నాయకత్వం వ్యవహారంపై ఈ వారాంతానికి తుది నిర్ణయం జరుగగలదనిఅధికార్వర్గాల వారిద్వారాతెలియవచ్చింది.

అమెరికాకునూనె ఎగుమతిపై మరో 4 అరబ్ దేశాల ఆంక్ష

బీరూట్, అక్టోబరు 22 : మధ్య ప్రాచ్య య

MACHINERY

"మోడీ" యంత్రములు "ఇప్పుడు ప్రారంభవు పెట్టినవట్టి"యు సుఖమైన ఇతర హైర్ పర్చేస్ పద్ధతులుమీదను లభించగలవు. వెల్డింగ్ ట్రాన్సుఫార్మర్లు, లేతులు, పంచింగ్, బాండ్‌ప్రెస్‌మీషనులు శ్రేష్ఠమైనవి సరసమైనవి!! వేలాది సంస్థలలో దక్షిణభారతంలో పనిచేస్తున్నాయి. కేటలాగు పోస్టు, వెంటనే డెలివరీ చేయబడును.

Modi, 28/E, Post Office St, Madras-1

పి పాలకొల్లు కోఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్

నెం.21, పూలపల్లి, వ.గో. జిల్లా.

నోటీసు

మై సొసైటీ వారి ఆధ్వర్యములో వెలుకు ప్రసార కేంద్రము నడుపుటకు గాను పాలకొల్లుకు ఒక మైలు చుట్టు ప్రక్కలలో రోడ్డును పోలియుండు 15 మొదలు 24 ఎకరములు విస్తీర్ణముగల వెరకు పొందు మంచి పంట భూమి తేది 15—12—73 లగాయతు 3 సంవత్సరముల కాలమునకు కౌలుపద్ధతిపై కావలసియున్నది. ఆసక్తి గల భూకామందులు తమ భూమియొక్క సర్వే నెంబర్లు, విస్తీర్ణము మొదలైన వివరములతో తమ భూమిపై ఎకరమునకు ఒక్క సంవత్సరమునకు మన్నా ఎమిత్తము నగదు రూపంగా ఎంత కావలసియున్నదో తెలుపుచూ, సీలు వేసిన తమ టెండర్లను 5—11—1973 తేదీ సాయంకాలము 3 గంటలలోగా సొసైటీ మేనేజింగు డైరెక్టరు వారికి చేరునట్లు పంపవలయును సదరు టెండర్లు అదేరోజున సాయంకాలము 3—30 గంటలకు హాజరైన భూకామందుల ఎదుట్లో తెరువబడును.

ఇతర వివరములు సొసైటీ కార్యాలయము నుండి పని చేయు వేళలలో పొందవచ్చును.

(సం) కే వె వెంకోబరావు,
మేనేజింగు డైరెక్టరు.
పూలపల్లి తేది 16—10—73.

విజయవాడ మున్సిపాలిటీ

వేలం వేటీను

తేదీ 5 నెం (సి 13-28380/C/72.)

1973—74 సంవత్సరములో తేది 1—11—73 నుండి 31—3—74 వరకు పూ దిగువ మరుపరించిన మునిసిపల్ మార్కెట్లలో రుసుము వసూలు నిమిత్తమై 29—10—73 తేది ఉదయం 11 గంటలకు మునిసిపల్ ఆఫీసు (జవహర్‌లాల్ నెహ్రూ బిల్డింగ్స్) ఆవరణలో మునిసిపల్ కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్ గారిచే బహిరంగముగా వేలము చేయబడును.

వేలమునకు విడ్డలయించిన మార్కెట్లు

1. పటమట్టేశ్వరరావు జనరల్ మార్కెట్ (మునిసిపల్ ఆఫీసుకు ఆగ్నేయదిశలో ఉన్న పెద్ద షెడ్డులు మినహా)
2. కనకమహంతాయ మునిసిపల్ మార్కెట్.
3. మహంతి మునిసిపల్ మార్కెట్.
4. గోవిందరాజులు మునిసిపల్ మార్కెట్
5. రాజగోపాలాచారి మున్సిపల్ మార్కెట్

పని జూచుట కు మినహా

వేలమునకు సంబంధించిన నియమములు, దరావతు సొమ్ము వివరములు మునిసిపల్ ఆఫీసు నుండి ఆఫీసు పని చేయువేళలలో తరువాత్ము చేసి పొందవచ్చును

(సం) జి. వి. రావు,
కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్.
మునిసిపల్ ఆఫీసు, విజయవాడ తి 19-10-73.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

ప్రకటన

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల టి.టి. నిధ్యుత్సక్తి వినియోగదార్లకు విజ్ఞప్తి

మీరు వినియోగించుకొన్న కరెంటు లాలాకు బిల్లు మొత్తములను అధికార పూర్వకమైన బిల్లు కలెక్టర్లకు మాత్రమే చెల్లించి, డిప్యూటీ సిఏ అకౌంటెంట్‌గారు సంతకమైన్ పన్నేవరు గల శాశ్వత రసీదులను తీసుకొనండి బిల్లు కలెక్టర్లకు బిల్లు మొత్తములను ఒక వేళ చెల్లించలేక పోయినట్లు వినియోగదారులు తమ బిల్లు మొత్తములు మరి అర్డర్ ద్వారా ఈనెల ముందుగానే మీ శ్రీంతమునకు సంబంధించిన డిప్యూటీ సిఏ అకౌంటెంట్, ఎలెక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసుకు అందిగడువు తేది (అనగా ప్రతి నెల 21 వ తేది) లోపుగా అందేట్లు పంపవలెను. లేదా లోపమున / చెక్కులు / డిమాండు డ్రాఫ్టుద్వారా ఎలెక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసులో నగదు చెల్లించవచ్చును.

పని అర్డరు ద్వారా కరెంటు బిల్లులు చెల్లించదలచుకున్నవారు గడువు తేదీకి తగినంత ముందుగానే (21 వ తేది) ఎలెక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసుకు మనిఅర్డరు అందేటట్లు చెల్లించి, డిప్యూటీ సిఏ అకౌంటెంట్, ఎలెక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసు వారు సంతకముచేసిన ఎం. ఓ. అక్నాలెడ్జిమెంటు పావతును తాము డబ్బు చెల్లించిన దానికి గుర్తుగా తమవద్ద జాగ్రత్తపర్చుకొని, ఒక వేళ కరంటు సరఫరా నిలిపివేసే సమయంలో ఎం. ఓ. రసీదుకు బదులు చూపవలసిందిగా కోరబడుతున్నారు.

కరంటు వినియోగదార్లు ఈ కరెంటు సరఫరా నిల్చివేత సమయంలో తాము డబ్బు చెల్లించినట్లు చూపవలసిన బుజువులో ఈ మాత్రమైన చూపించవలసిందిగా కోరుతున్నాము.

(సం.) టి. టి. సి. వరదరాజస్వామి,
మానేజింగ్ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు.

పి. వి. నాయకత్వాన్ని బలపరుస్తున్నానంటం సరికాదు

— శ్రీ బి. వి. ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 21: శ్రీ పి. వి. నరసింహారావుకు పార్టీలో మెజారిటీ ఉన్నదని తాము అంగీకరించినట్లు దీని వ్యవసాయంగా ఆయన నాయకత్వాన్ని బలపరుస్తున్నట్లు, సదరు ఆయన పార్టీలను ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణసమితి అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు ఖండించారు.

తమ స్వగ్రామమైన కోయిలకుంట్ల నుంచి పి. టి. ఐ. ట్రంకు టెలిఫోన్‌లో యిచ్చిన ఒక ప్రకటనలో శ్రీ సుబ్బారెడ్డి పై విధంగా తెలియజేశారు.

ఈ విషయమై వార్త పత్రికలు ప్రకటించిన వార్త 'పూర్తిగా అబద్ధ'మని, చిలికి తప్పు వ్యవహారమని తప్పుదోవ పట్టించేదిగా వున్నదని ఆయన అన్నారు.

గ్రాండ్‌ప్రిక్స్‌లో విజయ్ విజయం

న్యూఢిల్లీ, అక్టోబరు 21 : భారత గ్రాండ్‌ప్రిక్ టెన్నిస్ చాంపియన్‌షిప్ సిటీలో పందొమ్మిదేండ్ల భారత చాంపియన్ విజయ్ అమృత్‌రాజ్, ఆస్ట్రేలియా మేటి ఆటగాడైన మాల్‌ఆండర్సన్‌ను పురుషుల సింగిల్స్‌లో వోడించి బిరుదుతోపాటు, 5 వేల డాలరు గెల్చుకున్నాడు.

195 నిమిషాల పేపు సడిచిన యీ మ్యాచిలో విజయ్ తనకంటే రెట్టింపు వయస్సుగల ఆండర్సన్‌ను 6—4, 5—7, 8—9, 6—3, 11—9 గేములతో వోడించారు.

డబుల్స్‌లో అమృతరాజ్ సోదరుల వోటమి

న్యూఢిల్లీ, అక్టోబరు 22: గ్రాండ్‌ప్రిక్స్ డబుల్స్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలో ఆస్ట్రేలియన్ రాల్ రామిరెజ, అమెరికన్ ఆటగాడు జిమ్‌మెక్ మనాస్ నిన్న ఆసక్తికరంగా గెలిచుకున్నారు. వారు అరవింద్ అమృత్‌రాజ్, విజయ్ అమృత్‌రాజలను 52 నిమిషాలలో 6—2, 6—4 గేములతో ఓడించారు.

అంతకుముందు 195 నిమిషాలపాటు జరిగిన సింగిల్స్ పోటీలో తన శక్తినంతా ధారపోసి గెలిచిన విజయ్ బాగా నీరసపడటంతో అవ్వడమ్ము తిరువురూ డబుల్స్‌లో వోడిపోయారు.

ఒలింపిక్ సంఘాధ్యక్షుడుగా భలేందర్ సింగ్ ఎన్నిక

న్యూఢిల్లీ, అక్టోబరు 22 : ఇండియన్ ఒలింపిక్ సంఘ నిర్వహణకు సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. ఈ సంఘం అధ్యక్షుడుగా రాజా భలేందర్‌సింగ్ ఏకగ్రీవంగా ఈ సమావేశంలో ఎన్నికైనారు.

శ్రీ స్వరణ్ సింగ్ ఆఫ్‌గన్ పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 21 : విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఈ నెలాఖరున ఆఫ్‌గనిస్తాన్‌ను సందర్శించవచ్చునని తెలుస్తున్నది. తేదీ విషయమై ఉభయదేశాల అధికారులు సంప్రదించుకొంటున్నట్లు ఇక్కడ అధికారులు తెలిపారు.

వచ్చేయేడు 115 మి.టన్నుల ఆహారధాన్యోత్పత్తి

— అహ్మద్ ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబరు 21: రెండేండ్ల సంక్షోభం అనంతరం 1973—74 లో 115 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు దేశంలో ఉత్పత్తి కాగల సూచనలు బాగా కన్పిస్తున్నాయని, ఇది ఆహార ధాన్యోత్పత్తిలో రికార్డు అని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నే డిక్కడ తెలియచేశారు.

"గ్రామీణ యువజనుల వ్యావహారిక భాషా జాతం" అనే విషయమై ఏర్పాటైన సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ, ఇప్పటి వరకు అభ్యమైన అంచనాలనుబట్టి ఖరీఫ్ తరుణంలో 67 మిలియన్ టన్నులు, రాబీ తరుణంలో 40 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కావాల్సి లక్ష్యం నెరవేరగలదన్న ఆశాభావాని ఆయన ప్రకటించారు.

ప్రభుత్వ వ్యవసాయ విధానం ఆహారం విషయంలో ఏమంత అభివృద్ధిని సాధించలేదన్న విమర్శను ఆయన తోసిపుచ్చారు. దేశంలో ఇటీవల జరిగిన ఆహార ధాన్యోత్పత్తులను జాగ్రత్తగా పరిశీలించినట్లయితే ఈ విమర్శ ఎంతటి అవాస్తవికమైనదో తెలియగలదన్నారు.

నాల్గవ ప్రణాళికా కాలంలో ఆహార ధాన్యోత్పత్తులు చెప్పుకోదగినంతగా పెరిగాయని, నీటా ఉత్పత్తులలో తేడాలు బాగా తగ్గాయని ఆయన వాదించారు.

నాల్గవ ప్రణాళికలో మొదటి నాలుగేళ్ల ఉత్పత్తుల సగటు 102 మిలియన్ టన్నులు కాగా, అంతకుపూర్వం అయిదేళ్ల సగటు 82 మిలియన్ టన్నులు మాత్రమే నన్నారు.

అంతేకాక, నాల్గవ ప్రణాళికా కాలంలో అత్యధికోత్పత్తి 108 మిలియన్ టన్నులు కాగా, 1964—65 లో సాధించిన 89 మిలియన్ టన్నులకన్నా ఇది 19 మిలియన్ టన్నులు ఎక్కువేనని ఆయన పేర్కొన్నారు.

నాల్గవ ప్రణాళికాంతానికి మిగిలిపోయే 61000 నీటి కొరతతో బాధపడే గ్రామాల పని పూర్తి చేయడానికి 800 రిగ్గులు కావలసి ఉంటుంది.

గ్రామీణ ప్రాంతాలకు, బలహీనవర్గాలకు త్రాగు నీటిని అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు తీసుకుంటున్నాయని శ్రీ మెహతా పేర్కొన్నారు. పేరు కలుషితం కాకుండా నిరోధించే కార్యక్రమాలలో శిక్షణ అవశ్యకతను మంత్రి పొక్కి చెప్పారు.

మారుమూలల్లో మంచినీటి కొరతకు బాధపడే గ్రామాలకు ముందు మంచినీటి సరఫరాకు అయిదవ ప్రణాళికలో కనీసపు సరాల కార్యక్రమంక్రింద కృషి చేయడం జరుగుతుందని శ్రీ బి. బి. రావు అన్నారు.

ఆరంభంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ టి. ఎస్. స్వామి సభికులకు స్వాగతం చెప్పారు. రాష్ట్ర ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ నారం కృష్ణారావు వందన సమర్పణ చేశారు.

ఈ సమావేశానికి ముందు "ప్రజారోగ్య ఇంజనీరింగులో జరిగిన అభివృద్ధి" పై రెండు రోజులపాటు సదస్సు జరిగింది.

ఆర్చిబాల్డుకాక్సు కార్యాలయానికి సీలు

వాషింగ్టన్, అక్టోబరు 21 : ఎన్.బి.సి. ఏజంట్లు, గతరాత్రి అధ్యక్షుడు శ్రీ నిక్సన్ బర్త్‌రావు చేసిన స్పెషల్ స్పెసిఫ్యూటరు శ్రీ ఆర్చిబాల్డ్‌కాక్సు పైళ్లను, కార్యాలయాలను సీలు చేశారు. అటార్నీ జనరల్ ఎలియట్ రిచర్డ్‌సన్ కార్యాలయాలను కూడా సీలుచేసినట్లు ఎఫ్.బి.ఐ. ప్రతినిధి తెలిపారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 21 : సామాలియా జాతీయ దినోత్సవ సందర్భంగా ఆదేశ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్‌సయ్యద్‌బారి లికి రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి అభినందన సందేశం పంపారు.

సలహాదారుల పాలనలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 21: ఆంధ్రప్రదేశ్‌లో యీ సంవత్సరం జనవరి 19 న రాష్ట్రపతిపాలన ప్రారంభమైన తరువాత యీ తొమ్మిది మాసాలలో రాష్ట్రం అన్ని రంగాలలోను శాఘనీయమైన పురోభివృద్ధి సాధించింది.

గవర్నర్ సలహాదారులు శ్రీ వి. కె. రావు, శ్రీ హెచ్. పి. సరీన్ జనవరి 19 న పదవి స్వీకారం చేశారు.

రు. 575 వరకు జీతం తీసుకునే ప్రభుత్వోద్యోగులందరికీ రు. 7 నుంచి 10 వరకు ఆదనపు కరువుభత్యం మంజూరు చేయబడింది. ఇతరులకు ప్రమోషన్ సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి. గిరిజన హరిజన, యువజన, మహిళా సంక్షేమానికి ప్రత్యేక విభాగం (సెక్రటేరియట్) ఏర్పాటైంది. పైచేటుగా నిర్వహించే వసతి గృహాలను ప్రభుత్వం తీసుకోవటం లాంటి చర్యలు ప్రవేశపెట్టబడ్డాయి.

రాష్ట్రపతి పాలన వచ్చిన మొదటి మూడు మాసాలలో ఆంధ్రప్రాంతంలో పేర్పాటు ఉద్యమం వచ్చింది. విద్యార్థులు 14 వారాల పాటు సమ్మె చేశారు. ఆంధ్ర నాన్‌గజిటెడ్ ఉద్యోగులు 108 రోజులు, అనుబంధ కళాశాలల అధ్యాపకులు 38 రోజులు సమ్మె చేశారు.

రాష్ట్రంలోని సమస్యలపై ప్రత్యేక్షంగా మంజూరుకోసం శ్రీ సరీన్, పెక్కుసార్లు ఢిల్లీ సందర్శించారు. కొత్తగూడెం థర్మల్ విద్యుత్‌కేంద్రం 3, 4 దశలను పూర్తి చేయటానికి ప్రణాళికా సంఘం ఆమోదించినట్లు ఆయన ప్రకటించారు. ఎగువసీలేరు జల విద్యుత్ పథకం విస్తరణ, విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రము—యీ పథకాల నన్నిటినీ సుమారు రు. 400 కోట్లఖర్చుతో పూర్తి చేయటానికి ప్రణాళికా సంఘం ఆమోదించినట్లు ఆయన ప్రకటించారు.

కడప, హైదరాబాద్, ఆదిలాబాద్‌జిల్లాలలో మూడు సిమెంటు కర్మాగారాలు నెలకొల్పటానికి భారత ప్రభుత్వం అనుమతి పత్రాలను మంజూరు చేసింది. వీటికి సుమారు రు. 50 కోట్ల వ్యయం అంచనా వేయబడింది.

దుర్భిక్ష కార్యక్రమాలకింద రు. 40 కోట్లు

1972—73 లో రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి ప్రభుత్వం రు. 40 కోట్ల ఖర్చుపెట్టినట్లు గవర్నర్ సలహాదారు శ్రీ వి. కె. రావు ఒక సందర్భంలో చెప్పారు. 73 జనవరినుంచి 73 ఏప్రిల్ వరకు రు. 23 కోట్లు ఎరు పెట్టబడింది. ఇందులో రు. 8 కోట్లు దిగువ సీలేరు, పోచంపాడు, నాగార్జునసాగర్ ఎంతధారలాంటి ప్రాజెక్టులకు పూర్తిగానీటి సమీకరణ నిమిత్తం ఖర్చుపెట్టబడింది.

అనేక రిగ్గులను ఉపయోగించటం ద్వారా మంచినీటి అవసరాలు తీర్చటానికి సుమారు రు. 50 కోట్ల వ్యయం అంచనా వేయబడింది.

దుర్భిక్ష కార్యక్రమాలకింద రు. 40 కోట్లు

1972—73 లో రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి ప్రభుత్వం రు. 40 కోట్ల ఖర్చుపెట్టినట్లు గవర్నర్ సలహాదారు శ్రీ వి. కె. రావు ఒక సందర్భంలో చెప్పారు. 73 జనవరినుంచి 73 ఏప్రిల్ వరకు రు. 23 కోట్లు ఎరు పెట్టబడింది. ఇందులో రు. 8 కోట్లు దిగువ సీలేరు, పోచంపాడు, నాగార్జునసాగర్ ఎంతధారలాంటి ప్రాజెక్టులకు పూర్తిగానీటి సమీకరణ నిమిత్తం ఖర్చుపెట్టబడింది.

అనేక రిగ్గులను ఉపయోగించటం ద్వారా మంచినీటి అవసరాలు తీర్చటానికి సుమారు రు. 50 కోట్ల వ్యయం అంచనా వేయబడింది.

రేడియో సిలోన్‌లో

కృష్ణకిశోర్ ప్రాడక్షన్సు వారి

మాత

సంక్షిప్త శబ్ద చిత్రం

నేటిమధ్యాహ్నం 3.45 ని॥కు

వినండి

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ నివ్వబడును. ప్రాస్పెక్టస్‌కొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ

27—1—24, విజయరు రోడ్డు,
గవర్నరుపేట, విజయవాడ—2.

భారత్‌కు 250 మిలియన ఫ్రాంకుల బెల్జియం ఋణం

న్యూఢిల్లీ, అక్టోబరు 21 : భారతకు 250 మిలియన్ ఫ్రాంకులను ఋణంగా ఇచ్చే ఒక ఒప్పందంపై భారత్—బెల్జియం దేశ అధికారులు శుక్రవారంనాడు బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో సంతకాలు చేశారు.

సాధారణ వివరాలకు ఈ ఋణం ఖర్చు చేయబడుతుంది.

ఇందులో 195 మిలియన్ బెల్జియం దేశం నుండి సరుకుల కొనుగోలుకు, మిగిలినది పాతబబాకాలు, తీర్చుటానికి వినియోగిస్తారు.

ఈ ఋణాన్ని మన్నాది సంవత్సరాలలోగా తీర్చవలెను. దీనిపై 2 శాతం వార్షిక వడ్డీ వసూలు చేయబడుతుంది.

స్వాతంత్ర్య యోధుడు మృతి

బెంగళూరు, అక్టోబరు 21 : స్వాతంత్ర్యయోధుడు, విశ్వకర్నాటక పత్రిక సంస్థాపక సంపాదకుడు శ్రీ తిరుమలై తాతాచార్యశర్మ గత రాత్రి గుండెపోటు ఫలితంగా మరణించారు. వీరికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

కోర్కెల సాధనకు నిరవధిక సమ్మె : రైల్వే సిబ్బంది ఆలోచన

(ఆంధ్రపత్రికా ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 22 : వేతన సంఘం సిఫార్సులు, ఆ సిఫార్సులపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయంటూ అఖిల భారత రైల్వే ఉద్యోగుల కాన్ఫెడరేషను కేంద్ర కార్యవర్గం త్రోసిపుచ్చింది. కార్యవర్గం ఇక్కడ రెండురోజులు సమావేశమైంది. సమావేశాలు నిన్నటితో ముగిశాయి. శ్రీ శె. పి. రామస్వామి అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం ఏకపక్షి నిర్ణయంగా సమిష్ట సంప్రతింపుల యంత్రాంగంతో చర్చలు జరిపిందని, ఆ యంత్రాంగంలోని సభ్యులు ఉద్యోగులు సకారి ఎన్నుకున్నవారు కారని, అందువల్ల వారు ఉద్యోగులకు, ముఖ్యంగా రైల్వేవారికి ప్రతినిధులుకారని కార్యవర్గం తెల్పింది. ఇటువంటి సంప్రతింపులు పని వారలకు నమ్మకం, ప్రాతినిధ్యం ఉన్న సమస్యలతో జరగాలని కార్యవర్గం తెలియజేసింది.

ఈ ప్రాతిపదిక సమస్యలపై ప్రభుత్వంతో వరసరి తలపడకపోతే ఉద్యోగులు తమ కోర్కెలను సాధించుకోలేరని కాన్ఫెడరేషను భావిస్తున్నట్లు కార్యవర్గం తెల్పింది.

తోటి సంస్థలను సంప్రతించి ఉమ్మడి కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించడానికి, ఉద్యమాన్ని ప్రారంభించడానికి అంతే నిరవధికంగా సమ్మెను సాగించడానికి సమిష్ట కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడానికి కార్యవర్గం నిర్ణయించింది.

జలకాలుష్యం నిరోధక బిల్లు

హైదరాబాద్, అక్టోబరు 21 : పార్లమెంటు వచ్చే సమావేశంలో జలకాలుష్యం నిరోధక బిల్లు ప్రాయోగికమైనదని నిర్మాణాలు, గృహవసతి, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ ఒంటిమేహతా నేడిక్కడ చెప్పారు. క్రమంగా ప్రభుత్వం వాతావరణ కాలుష్య నిరోధం బిల్లును కూడా తీసుకొని రాగలదని ఆయన అన్నారు.

ప్రజారోగ్య ఇంజనీరింగ్ రంగంలో ఇటీవలి అభివృద్ధిపై అఖిలభారత సదస్సుకు శ్రీమేహతా ప్రారంభోత్సవం జరిపారు.

గ్రామాలలో రక్షిత మంచినీటి సమస్యలు సమస్య పరిష్కారమునకు సులభ మార్గాలను రూపొందించవలసిందిగా ఆరోగ్య ఇంజనీర్లకు కేంద్రమంత్రి సలహా ఇచ్చారు.

నీటి సమస్యలు ఖరీదుగా, తక్కువటకు పరిష్కారం చౌక పరికరాలు గూర్చి పరిశోధించవలసిందిగాకూడా వారికి ఆయన సూచించారు.

సదస్సు నిర్వాహక సంఘం అధ్యక్షుడు శ్రీ సరంకృష్ణారావు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

ఇస్రాయిల్‌కు అమెరికా విమానాల రవాణా: రుజువు ప్రతినిధి ఆరోపణ

కెయిరో, అక్టోబరు 22: ఇస్రాయిల్ పోగొట్టుకున్న విమానాల స్థానే కొత్త విమానాలను అమెరికా తిన్నగా అక్రమిత సినాయ్ ద్వీపకల్పానికి పంపిస్తున్నదని అధ్యక్షుడు అన్వర్ సాదత్ పత్రికా విలేకరులతో సలహాదారుడు డా. అష్రఫ్ మోర్కాల్ నిన్న తెలిపారు.

విదేశీ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇంతవరకూ ఇస్రాయిల్‌కోసం కనీసం 35 ఫాంటమ్ జెట్‌విమానాలు తిన్నగా ఎల్—ఆరిష్‌కు పంపబడినాయని ఆయన చెప్పారు. ఈ విమానాలను అమెరికన్ పైలట్లే నడుపుతున్నారన్నారు.

తమకు అందిన ఈ సమాచారాన్ని తమకు పట్టుబడిన ఇస్రాయిలీ పైలట్ల ధృవపరచారని ఆయన వెల్లడించారు.

సైనాయ్ ద్వీపకల్పాన్ని ఈజిప్టు భూభాగంగా అమెరికా గుర్తించి వున్నదని ఆయన అన్నారు.

2 వేల గొట్టపు బావుల త్రవ్వబడ్డాయి.

ఆరికి సమీప కాలోనేషన్‌లాంటి అనేక కాంప్రెహెన్సివ్ సెంట్రలు, సండిలుగా ఏర్పాటు చేయబడ్డాయి.

హైదరాబాద్‌జిల్లాలో ఉర్దూ అధికార భాషగా ప్రకటించబడింది

హైదరాబాదులో ఒక సైన్సు మ్యూజియం, కిరీటాగిరి ఇదివ జిల్లాలో రెండు స్త్రీల కళాశాల సిలకొల్పబడ్డాయి గూడ ప్రభుత్వం ప్రకటించింది.

అరబ్బులకు మద్దతుగా ఆంధ్ర నగరాలలో ఊరేగింపులు

హైదరాబాద్, అక్టోబరు 22 : పశ్చిమాసియా యుద్ధంలో అరబ్బు రాజ్యాలకు మద్దతు తెలుపుతూ నిన్న ఎక్కడ ఒక పెద్ద వూరేగింపు, ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బహిరంగసభ జరిగాయి.

రాజధానిలోని ముఖ్య వీధులకుండా సాగిన ఈ వూరేగింపులో కాంగ్రెసు, మ్యూనిసిపార్టీ, మజ్లిస్, ముస్లిం లీగ్, విద్యార్థి సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీమంత్రులు సి. నరసారెడ్డి, అంజయ్య, మజ్లిస్ నాయకుడు సలాలుద్దీన్ ఒవైసి, పీతలే సింగ్ లమ్కాని, షంషుద్దీనామాషి, అజాజ్ కరీం యుసుఫ్ అహమద్‌అలీఖాన్, అమలోక్‌రావ్, ఎర్రం సత్యనారాయణ, రాయిక్ అలీఖాన్, డా. ఆలంకుండ్‌మిరి, రాజబహదూర్‌గౌడ్ వూరేగింపుకు నాయకత్వం వహించారు.

వూరేగింపులోని ప్రజలు ఇజ్రాయిల్ వ్యతిరేక నినాదాలు చేశారు. వెంబంజాహి మార్కెట్టుకు చేరుకొన్నప్పుడు వారు ఇజ్రాయిల్ రక్షణ మంత్రి మోషేదయాన్, గడ్డిబొమ్మలు రెండు గుర్తుబెట్టారు.

అరబ్ సహాయక సంఘం ఏర్పాటుచేసిన బహిరంగ సభకు శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహించారు. ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధం కాపిటలిజం, సోషలిజంల మధ్య జరుగుతున్నదని ఆయన చెప్పారు. శ్రీ నరసారెడ్డి మాట్లాడుతూ ఏడ్డైనా ఒప్పందం కుదరటం జరిగితే, ఇస్రాయిల్ ఆక్రమిత ప్రాంతాలను ఖాళీచేసేవిధంగా ఆ ఒప్పందం ఉండాలని అన్నారు.

అరబ్బుదేశాలకు మద్దతునిస్తూ 'సియాసత్' సంపాదకుడు శ్రీ అబిద్‌లతీఫ్‌ఖాన్ సహా అనేకమంది ఈ సభలో ప్రసంగించారు.

నిన్న విజయవాడలో కూడా అరబ్బులకు మద్దతుగా ఒకసారి భీకర వూరేగింపు, బహిరంగ సభలరిగాయి, కమ్యూనిస్టుపార్టీ పలువురు విభాగంవారు ఏటిని నిర్వహించారు.

వైద్య బృందం

పశ్చిమఆసియా యుద్ధంలో నాయపడిన అరబ్ సైనికులకు సేవచేసేందుకు ఒక వైద్య బృందం పంపటానికి రాష్ట్ర ప్రజారోగ్యశాఖ అస్పత్రి ఉద్యోగుల సంఘం తన సంసిద్ధతను వెల్లడించింది.

ప్రస్తుత యుద్ధంలో అరబ్బులకు మద్దతునిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాష్ట్ర ఇ. యస్. టి. యు. సి. కార్యదర్శి శ్రీ అహమ్మద్‌గౌస్ హర్షం వెలిబుచ్చారు, తమ వైద్యబృందాన్ని ఎప్పుడు అవసరమని భావిస్తే అప్పుడు ప్రభుత్వం వినియోగించుకోవచ్చని ప్రధానికి పంపిన ఒక సందేశంలో ఆయన తెలిపారు

ఈ బృందంలో కాంపౌండర్లు, నర్సులు, వార్డ్ బాయ్స్ ఇన్‌స్పెక్టర్లు, టీకాలు వేసేవారు, పరిశోధనాగారంలో సాంకేతికవేత్తలు, ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు ఆయాలు, కామాటీలు ఉంటారు.

రేనులు

(అశ్వఘోష్)

హైదరాబాద్, అక్టోబరు: 22 : అక్టోబర్ 21 వ తేదీన జరిగిన రేసుల ఫలితాలు:

1. హోవర్ ప్లేస్ ప్లేట్

మాండేట్ : విన్ : రు. 15.50, ప్లేస్: రు. 5.00, గోల్డెన్ బ్రాస్లెట్ : ప్లేస్: రు. 5.00, వాట్స్ ఇన్ ఏ నేమ్ : ప్లేస్: రు. 5.50, ఫోర్‌కాస్ట్ : రు. 37, క్వినెల్లా: రు. 19.

2. బుక్ మేకర్స్ గోల్డ్‌కప్

కంగ్రాజ్యులేషన్ : విన్ : రు. 31, ప్లేస్ : రు. 8, అమర్ ఆషా : ప్లేస్ : రు. 12.50, ఫోర్‌కాస్ట్ : రు. 35, క్వినెల్లా: రు. 26.

3. ఫ్లాట్ ఏ నెక్ ప్లేట్

ఫ్లైస్ వాలీ : విన్: రు. 31.50, ప్లేస్: రు. 8, బిట్టర్ బోయ్ : ప్లేస్ : రు. 11, హార్బర్ లైట్స్ : ప్లేస్ :రు. 11, ఫోర్‌కాస్ట్ రు. 225, క్వినెల్ : రు. 80.

4. పన్‌సిప్ గోల్డ్‌కప్

ఫర్జ్ : విన్ : రు. 9, ప్లేస్ :రు. 6, యంగ్ రాక్ : ప్లేస్ : రు. 8, ఫోర్‌కాస్ట్: రు. 17, క్వినెల్లా : రు. 11.

5. ఫ్లవరీ డస్ ప్లేట్

గ్రేట్ తబారి : విన్: రు. 44, ప్లేస్ : రు. 8.50, అగిన్ కోర్టు : ప్లేస్ : రు. 11.50, సమ్మర్ కోర్టు :ప్లేస్:రు. 6.50, ఫోర్‌కాస్ట్: రు. 2596, క్వినెల్లా :రు. 343

6. లాయల్ ప్రిన్స్ ప్లేట్

గ్రేట్ అడ్మిరల్ : విన్ : రు. 10, ప్లేస్ రు. 5, హాప్ ట్రైల్ : ప్లేస్ : రు. 5, సుందర్‌బన్స్ : ప్లేస్ : రు. 8, ఫోర్‌కాస్ట్: రు. 39, క్వినెల్లా : రు. 26.

డాక్‌పాట్. రు. 4161 (28 టిక్కెట్లు)

జాట్‌పాట్ కన్సోలేషన్:
రు. 1084 (50 టిక్కెట్లు)
టిబుల్ :రు. 270 (275 టిక్కెట్లు)
మొదటి తనాలా: రు. 3867 (10 టిక్కెట్లు)
రెండవ తనాలా: రు. 7044 (5 టిక్కెట్లు)

యస్. యస్. పి. నాయకుడు రాజ్‌నారాయణ్ అరెస్టు

అల్వా, అక్టోబరు 22: సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రాజనారాయణను పోలీసుల ఈ ఉదయం ఇక్కడ అరెస్టుచేశారు. శ్రీ రాజనారాయణ రాష్ట్ర గవర్నరు ఘోరానాథ్ చేయాలని తలపెట్టనందుకు శాంతిభద్రతల దృష్ట్యా ఇరుగు పొరుగు వారు అల్వాలోని పోలీసు ఎస్కార్టు వారు చెప్ప

సలహాదారుల హయాంలో జరిగిన ప్రజాహిత కార్యాలు

హైదరాబాద్, అక్టోబరు 21: జంటనగరాలను అందంగా తీర్చిదిద్దటానికి, నగరానికి ఒక అభివృద్ధి వ్యవస్థను ఏర్పాటు చేయటానికి సలహాదారుల ప్రభుత్వం యిటీవల ఒక పథకాన్ని రూపొందించింది.

తాత్కాలిక ఉద్యోగుల క్రమబద్ధం

సలహాదారులు, తమ సరిపాలన ముగిసేలోగా, రాష్ట్ర ప్రభుత్వం తాలూకు 3 నుంచి 10 సంవత్సరాల సర్వీసుగల తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధంచేసే ప్రధానమైన నిర్ణయం తీసుకోవటాన్ని గురించి ఆలోచిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు రూపొందించబడుతున్నాయి. అలాంటి ఉద్యోగులు, శాశ్వత ఉద్యోగులు కావటానికి పునరుకి పరీక్ష ఒక దానిని నిర్వహించటానికి నిర్ణయం జరుగవలసి వుంది.

వ్యవసాయదారులకు తోడ్పాటు

వ్యవసాయదారులకు తోడ్పడటంకోసం రాష్ట్ర ప్రభుత్వం రు. 4.5 కోట్లు తక్కువ బుణాలుగా నంపిణీ చేసింది. ఈ మొత్తంలో నేత పనివారికి రు. 70 లక్షలు, జాలరులకు రు. 25 లక్షలు సమకూర్చబడ్డాయి.

పశుపోషణకు పాల ఉత్పత్తిదారులకు సహాయపడే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాల సేకరణ ధరను లీటరుకు 28 పైసలు పెంచింది.

108 రోజులు సమ్మె చేసిన ఆంధ్ర ఉద్యోగులకు 2 నెలల జీతం అడ్వాన్సుగా యివ్వటం మాత్రమేకాక, సమ్మెలో పాల్గొనని ఉద్యోగులకు ఒక్కొక్కరికి రు. 50 చొప్పున నగదు బహుమానం గూడా ప్రకటించింది.

దహనకాండ, తదితర దుర్వ్యవస్థచర్యలకు 645 మంది విద్యార్థులపై ప్రాసిక్యూషన్లు దాఖలు చేయవలసి ఉండగా ప్రభుత్వం వాటిని ఎదలివేసింది.

కాకినాడపద్ద ఎరువుల ఫ్యాక్టరీ

కాకినాడపద్ద పెద్ద ఎరువుల ఫ్యాక్టరీ ఒకదానిని నెలకొల్పటానికి భారత ప్రభుత్వం అంగీకరించినట్లు శ్రీ సరీన్ ఏప్రిల్‌లో ప్రకటించివున్నారు. ఈ ఫ్యాక్టరీ 1976 ఆఖరుకు ప్రారంభించబడవచ్చునని ఆశించబడుతున్నది.

స్వయం ఉపాధి పథకంకింద భారత ప్రభుత్వం రాష్ట్రానికి రు. 6 కోట్లు మంజూరు చేసింది. సెప్టెంబర్ ఆఖరుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 7550మంది విద్యావంతులైనవారికి ఉద్యోగాలు సమకూర్చింది.

తిరుపతిలో నైలాన్ నూలు కర్మాగారం

రు. 15 కోట్ల ఖర్చుతో తిరుపతి—రేణిగుంట ప్రాంతంలో నైలాన్ నూలు ప్రాజెక్టు, దీబీనగర్‌నుంచి నడికుడికి బ్రాడ్ గేజ్ మార్గం నిర్మాణము మొదలైన కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేసింది.

రాజధానిలోని రెండు వైద్య కళాశాలల్లో మొదటి ఎం. బి. బి. ఎస్. తరగతికి 50 సీట్లు అదనంగా మంజూరు అయినాయి. గ్రామీణ విద్యుద్దీకరణకు సాంద్ర కార్యక్రమం గూడా చేపట్టబడింది.

శ్రీ వేంకటేశ్వర ఎం. బి. బి. ఎస్. పరీక్షా ఫలితాలు

తిరుపతి, అక్టోబరు 22: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు 1973 సెప్టెంబరు—అక్టోబరు నెలలో జరిపిన మొదటి ఎం. బి. బి. ఎస్. పార్టు 1 పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల తాత్కాలిక జాబితా ఈ క్రింద ప్రచురిస్తున్నాము:

పూర్తి పరీక్ష:— 1 3 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 37 38 70 72 73 75 77 79 81 82 83 85 87 88.

ఇంగ్లీషులో:— 39 40 42 44 50 54 55 56 58 59 60 61 63 64 68 69 71 84 108 09 10 11 17 18 19 20 21 22 24 29 30 31 32 33 34 35 36 37 38 39 40 42 43 44 47.

ఫిజిక్సులో:—2 4 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 39 40 41 43 45 46 47 48 49 51 53 54 56 57 58 62 63 64 65 67 69 71 74 76 78 80 84 86 89 90 91 92 93 94 95 96 97 98 99 100 01 02 03 04 05 06 07 09 10 11 12 13 14 15 16 17 19 20 22 23 25 26 27 28 29 30 31 32 35 38 41 42 44 45 46.

కెమిస్ట్రీలో:— 2 4 18 19 20 21 22 23 24 25 26 27 41 43 50 71 74 76 89 90 91 92 93 94 95 96 97 106 07 09 10 12 16 19 20 29 31 38 42 44 46.

బయాలజీలో:—2 4 18 19 20 21 22 23 24 25 26 27 41 50 52 74 76 89 90 91 92 93 94 96 97 106 07.

31 చంద్రగోళయాత్రల దూరం తిరిగిన రవాణా సంస్థ బస్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 22: రాష్ట్ర ప్రభుత్వ రవాణాసంస్థ బస్సులు గత 15 సంవత్సరాలలో తిరిగిన దూరం చంద్రమండలానికి 31 యాత్రలు చేసిన దానికి, లేదా చంద్రుడినుంచి పదిహేనుసార్లు ప్రదక్షిణాలు చేసిన దానికి, ప్రపంచం మొత్తం దూరంలో దాదాపు సగానికి సమానమని మొన్న సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. భగవాన్‌దాసు అన్నారు.

విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, శ్రీకాకుళం పట్టణాలకు సూపర్ డీలక్స్ బస్సు సర్వీసులను గౌలిగూడా బస్ స్టాండులో శ్రీ భగవాన్‌దాస్ ప్రారంభించారు. హోంశాఖ కార్యదర్శి శ్రీ విఠల్‌రావు గూడా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

రైళ్లలోనూ, విమానాలలోనూ ప్రయాణం చేయలేనివారికి రోడ్డు రవాణాసంస్థ ఎన్నో సౌకర్యాలు సమకూర్చిందని శ్రీ భగవాన్‌దాసు అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దేశంలో అయిదవదిగా వున్నదని, అది ప్రధానస్థానానికి వచ్చే రోజు దూరంలో లేదని ఆయన అన్నారు.

రవాణా సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ అజీత్‌సింగ్ సంస్థ కార్యకలాపాలను సమీక్షించారు. ప్రస్తుతం 3 వేల బస్సులను నడుపుతున్నామని, 28 వేల సిబ్బంది వున్నారని, 5 వ ప్రణాళికాంతానికి బస్సుల సంఖ్య 5,500 కి పెరగగలదని చెప్పారు.

రవాణా సంస్థ గత ఒకటిన్నర సంవత్సరాలలో 160 లక్షల రూపాయల నికర లాభాన్ని ఆర్జించిందని, సిబ్బంది అందించిన సహకారం మూలంగా ఇది సాధ్యపడిందని ఆయన వివరించారు.

ప్రయాణీకులకు కావలసిన వసతుల సమకూర్చడానికి ఈ ఏడాది రు 70 లక్షలు ఖర్చుపెడుతున్నామని, 5 వ ప్రణాళికాకాలంలో ఈ వ్యయం 3 కోట్ల రూపాయలకు పెంచబడుతుందని ఆయన తెలిపారు. కొత్తగా వేసిన శ్రీకాకుళం మార్గం వున్న మార్గాలన్నిటిలోకి దీర్ఘమైనదని, మొత్తందూరం 790 కిలోమీటర్లనీ చెప్పారు. ఆ జిల్లాకు ఇంతవరకు ఆర్. టి. సి. బస్సులు లేవన్నారు.

సంస్థ అధ్యక్షుడు శ్రీ కమాలుద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ హైదరాబాదు, సికింద్రాబాదులలో మంచి బస్‌స్టాండును కట్టేందుకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలిస్తున్నామని చెప్పారు.

అన్నీ గనుక సవ్యంగా జరిగితే 1979—80 కి రాష్ట్రంలోని అన్ని మార్గాలనూ జాతీయం చేయాలని సంస్థ నిర్ణయించిందని ఆయన ప్రకటించారు. రోడ్డు రవాణా సర్వీసులను రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు విస్తరింపజేసినందువల్ల నిరుద్యోగం ఏర్పడుతుందన్న విమర్శ సరియైనది కాదని ఆయన అన్నారు. నిజానికి దీనివల్ల మరిన్ని ఉద్యోగ కల్పన జరగగలదన్నారు.

ఒక బస్సు నడపడానికి 10 మంది కావాలని, అదే ప్రైవేట్ బస్సు అయితే వారు ముగ్గురితోనే సరిపెట్టుకుంటారని చెప్పారు.

ఆపరేషన్స్ డైరెక్టర్ శ్రీ ఎం. పి. వి. అనంత సందర్శనసమర్పణ చేశారు.

హైదరాబాద్‌లో యువజనోత్సవం

హైదరాబాదు, అక్టోబరు 22: పట్టణ సమాజాభివృద్ధి పథకం క్రింద నవంబరు 9 నుంచి 11 వరకు హైదరాబాదు నగర కార్పొరేషన్‌వారు యువజనోత్సవం ఏర్పాటు చేస్తున్నారు.

యువజనులలో దాగి వున్న తెలివితేటలను వెల్లడించేందుకు అవకాశం కల్పించి, వారి సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ ఉత్సవం తలపెట్టడం జరిగింది.

పట్టణ సమాజాభివృద్ధి పథకం క్రింద పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు ఆటలు పోటీలలోను, సాహిత్య సాంస్కృతిక పోటీలలోను పాల్గొనదలిస్తే తమ అభ్యర్థనపత్రాలను అక్టోబరు 24 లోగా పంపవచ్చు. తతిమా వివరాలు నగర కార్పొరేషన్‌లో పట్టణ సమాజాభివృద్ధి పథకం అధికారిని అడిగి తెలుసుకోవచ్చు.

తిరుపతిలో వేదశాస్త్ర, ఆగమ విద్యాకేంద్రం

తిరుపతి, అక్టోబరు 21: శ్రీ వేంకటేశ్వర వేదశాస్త్ర, ఆగమ విద్యాకేంద్రం ఒకటి ఇక్కడ నవంబరులో ప్రారంభిస్తారని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ కమీషనరు శ్రీ వానుదేవరావు ఇక్కడ తెలియచేశారు.

తిరుపతి తిరుమల దేవస్థానం విద్వత్ సదస్సు అఖిల భారత పరీక్షలను జరుపుతుంది. దానికి విద్యార్థులకు ఇక్కడ శిక్షణ ఇస్తారు.

ఈ విద్యాకేంద్రంలో చేరే విద్యార్థులకు ఉచిత వసతితోపాటు నెలకు రు. 200 స్టయిపెండ్ ఇస్తారు. వేదశాస్త్రాలలో మూడేళ్ల కోర్సులో చేరదలచినవారు పూర్వాగమ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. దివ్య ప్రబంధాలు చదువుకునేందుకు 8 సంవత్సరాల కోర్సు ఒకటి ఏర్పాటైంది. పూర్వభాగం, ఉత్తరభాగం రెండూ బోధిస్తారు. పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి సంభావన, పచ్చడం ఇస్తారు. సర్టిఫికెట్లు కూడా ప్రసాదిస్తారు. పరీక్షలో మొదటి తరగతిలో ఉత్తీర్ణులైనవారికి రు. 7,000 సంభావన ఇస్తారు. ఏటా ఇక్కడ విజయదశమినాడు కోర్సులు ప్రారంభం అవుతాయి.

వార్తు బ్రూక్ జాట్ కంపెనీ యాజమాన్యం మార్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 21: కలకత్తాలోని జాట్ మిల్లు వార్తు బ్రూక్ జాట్ కంపెనీ యాజమాన్యం మార్పుపై దర్యాప్తు జరిపించాలని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఎం. పి. శ్రీ విజేష్ మూన్ కోరారు.

"ముగ్గురు అమ్మాయిలు" లో చంద్రకళ, చంద్రమోహన్, నాగభూషణం.

రవి ఆర్ట్ థియేటర్స్

"ఒకే కుటుంబం" చిత్రాన్ని అందించిన యీ సంస్థ మరొక సాంఘిక చిత్రాన్ని నిర్మించ నిశ్చయించింది. చిత్రం షూటింగు నవంబరు 24 న ప్రారంభం. ఈ చిత్రానికి ఏ. భీమ్‌సింగ్ దర్శకుడు. సంగీతాన్ని కోదండపాణి, ఛాయను విఠల్‌రావు నిర్వహిస్తున్నారు. ప్రధాన పాత్రలను నాగభూషణం, జయంతి, సత్యనారాయణ, రాజబాబు, రమాప్రభ, జయసుధ, చంద్రమోహన్ పోషిస్తున్నారు.

నవంబర్ 2 న ఇంటిదొంగలు

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్ నిర్మించిన పూర్తి నవ్వుల చిత్రం "ఇంటి దొంగలు" నవంబరు రెండున విడుదలవుతుంది. కథ, మాటలను భమిడిపాటి రచించారు. జమున, కృష్ణంరాజు ప్రధానపాత్రధారులు. పైటలుకు అన్వయించే భూమికలను సత్యనారాయణ, అల్లు రామలింగయ్య ధరించారు. ఈ చిత్రానికి నిర్మాత హేమాంబరధరరావు దర్శకుడు.

లావణ్యపిక్చర్స్ ప్రారంభం

ఆంధ్ర పవిత్ర వారపత్రికలో, దినపత్రికలో వారపలం, దినఫలం వ్రాసే మహేష్ స్థాపించిన క్రొత్త సంస్థే లావణ్య పిక్చర్స్. వీరు ఆంధ్రపవిత్రవారపత్రికలో సీరియల్ నవలగా ప్రచురితమైన మహేష్‌గారి "అనగనగా ఒకతండ్రి"కి తెర రూప మివ్వబోతున్నారు. షూటింగు ఈనెల 19వ తేదీన వాహినీ స్టుడియోలో శ్రీ ఎన్. రాధాకృష్ణ స్విచ్ ఆన్ చేయడంతో ప్రారంభమైంది. పి. ఎన్. రావు ఈ చిత్రానికి దర్శకుడు.

సావిత్రి, భారతి, విజయలలిత, రమాప్రభ, రోజారమణి, గుమ్మడి, కృష్ణంరాజు, నాగభూషణం, రాజబాబు, అల్లు రామలింగయ్య, గిరిబాబు ముఖ్యపాత్రధారులు.

గాయకుడైన సంగీత దర్శకుడు

"తాత—మనవడు" "అమ్మమాట" "జీవితం", "దేవుడు చేసిన మనుషులు" చిత్రాల ద్వారా సరసమైన సంగీతాన్ని అందచేసి, సెహభాష్ అనిపించుకొన్న సంగీత దర్శకుడు రమేష్‌నాయుడు గాయకుడయ్యారు. శ్రీధర్ ప్రొడక్షన్సు వారు నిర్మిస్తున్న "చందన" చిత్రానికి వో బ్యాక్‌గ్రౌండ్ పాటను పాడారు. దాని పల్లవిని వ్రాస్తున్నారు.

"వోరామ చక్కని బంగారు బొమ్మ
నీ రాత రంపపుకోత అయినా!"

డా. సి. నారాయణరెడ్డి వ్రాసిన ఈ పాటను, భావయుక్తంగా రమేష్‌నాయుడు పాడుతున్నప్పుడు ఇంతటి గళ మాధుర్యం వున్న వీరు ఇంతకాల మెందుకూరుకున్నారనిపించింది. ఇప్పుడు మనకున్న నేపథ్య గాయకులెవ్వరికీ తీసిపోనంత తీసిగా పాడారు నాయుడు.

జయంతి, సత్యనారాయణ, రాజబాబు ముఖ్యపాత్రధారులైన ఈ చిత్రంలో రంగనాథ్ అనే క్రొత్త యువకుని పరిచయం చేస్తున్నారు. క్రొత్తగా దర్శకత్వం చేపట్టిన గిరిబాబుగారు.

లక్ష్మీచిత్రకి చక్రవర్తి కూర్చిన బాణీ

కె. ఎస్. ప్రకాశరావు నిర్దేశకత్వంలో లక్ష్మీచిత్రవారు నిర్మిస్తున్న చిత్రానికి సంగీత దర్శకుడు చక్రవర్తి జెమినీ స్టుడియోలో వో పాటను రికార్డు చేశారు. "లేనిదాన్ని నేను, నాదనేదే లేనిదాన్ని నేను" అని ఆత్రేయ వ్రాసిన ఈ పాటకు చక్కటి బాణీ కూర్చి జానకి చేత పాడించారు. ఏకాంబరం, పాంబశివరావులు నిర్మాతలైన ఈ చిత్రంలో కృష్ణ, వాణిశ్రీ వాయుకావాయకులు.

—శ్రీనివాస్

మద్రాసు మార్కెట్

మద్రాసు, అక్టోబరు 22

వెండి ధరలు

వెండి కిలో గ్రాం 778—00. వెండి చిల్లర ధర 10 గ్రాం 7—90. కలోల్ సిల్వర్ కిలో గ్రాం 768—00.

బంగారం ధరలు

14 క్యారట్ బంగారము: 1 గ్రాం చిల్లరగా 22—00 నగల బంగారము 22 క్యారట్లు 1 గ్రాం చిల్లరగా 34—75. 24 క్యారట్ శుద్ధ బంగారము 10 గ్రాములు 365—00

వేరుశనగ నూనె

100 కిలో గ్రాములు టోకు ధర నాన్‌సలీ 710—00. అమ్మకంపన్న అదనం. చిల్లర ధర కిలో 1 కి 7—70.

వేరుశనగ కాయలు

80 కిలో గ్రాంలు శీతాకాలపు పీనట్స్ కొత్తవి 267—00.

ఆముదం

100 కిలోగ్రాంలు తిరువత్తూరు నాన్‌సలీ టోకుధర తెలుపలేదు. చిల్లర ధర 665.00 సేలం లోటస్ బ్రాండ్ 16.05 కిలో గ్రాం టిన్ను 1 కి 107—00.

కొబ్బరి నూనె

క్లీన్ ఎం.ఎస్. మార్ టిన్ను 1 కి 16—06 కిలో గ్రాం ఎం. టు 206—00.

వేరుశనగ పిండి

69 కిలోగ్రాముల బస్తా డి.ఎస్. ఆయిల్ కేక్ క్వాలిటీ 63—00.

నువ్వుల నూనె

అగ్‌మార్క్ 17 కిలోగ్రాం 132—00 చిల్లర ధర కిలో 1 కి. 8—70

చక్కెర

వోపెన్‌మార్కెట్‌ధర 343టు 345—00

యూనిట్ ట్రస్టు

బొంబాయి, అక్టోబర్ 22

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ఎకటీ అమ్మకం, కొనుగోలు ధరలు ఫలితంలేవు:

రు. 10—65, రు. 10—35.

Criterion CO 2988 TE

ఈ రిబేట్ కాలమందు సీతాకోక చిలుకయొక్క బ్రహ్మాండమైన ఒక లక్ష రూపాయల బహుమతి పథకంలో పాల్గొనండి

కో ఆప్‌టెక్స్ రూములలో దేనికైనా తప్పక రండి

* ఆదోని ఎంపోరియం: రోడ్ నెం. 311, XVII వార్డు, పాత బస్‌స్టాండ్ ఎదుట, ఆదోని. * చిత్తూరు ఎంపోరియం, రామకోయిల్ వీధి, చిత్తూరు. * చీరాల ఎంపోరియం: ముంతావారి సెంటర్, మెయిన్ రోడ్, చీరాల. * గుంటూరు ఎంపోరియం: శ్రీనివాస బిల్డింగ్స్, అరండల్‌పేట, గుంటూరు. * గుడివాడ ఎంపోరియం: స్టేట్ నెం: 7, జిల్లా పరిషత్ బిల్డింగ్ పోస్టాఫీసు రోడ్, గుడివాడ. * హైదరాబాద్ ఎంపోరియం: 3—3—42/5 కాచిగూడ, స్టేషన్ రోడ్, హైదరాబాద్. హైదరాబాద్ కో ఆప్టెక్సు ఎగ్జిబిషన్—కన్—షో రూమ్స్, సి. ఎల్. ఎస్. బిల్డింగ్, న్యూ మైనూర్ కేఫ్ ఎదుట, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్. * కర్నూలు ఎంపోరియం: 1/24, మెయిన్ బజారు, చౌక్ బజారు, కర్నూలు * వాగలాపురం ఎంపోరియం: 7—70, బజారు వీధి, వాగలాపురం (వయా) రేణిగుంట, (ఆర్.ఎం.ఎస్.) * నెల్లూరు ఎంపోరియం: డోర్ నెం: 15/569, ట్రంక్‌రోడ్, వినాయక సినిమాహాలు ఎదుట, నెల్లూరు. * రాజమండ్రి ఎంపోరియం: 9—1—25, వాటర్‌వర్క్సు రోడ్, రాజమండ్రి. * తెనాలి ఎంపోరియం: 2—1—27, గాంధీచౌక్, మునుస్వామినాయుడు వీధి, తెనాలి. * సికిందరాబాద్ ఎంపోరియం: 4211, స్టేషన్ రోడ్, సికిందరాబాద్, ఆర్. ఎస్. * తిరుపతి ఎంపోరియం: 11/32, గాంధీరోడ్, తిరుపతి. * విజయవాడ గవర్నరుపేట ఎంపోరియం: 27—21—14, కాళేశ్వరరావు రోడ్, గవర్నరుపేట, విజయవాడ—2. * విజయవాడ పార్కు రోడ్ ఎంపోరియం: 11—31—28, పార్కురోడ్, విజయవాడ—1. * మచిలీపట్నం ఎంపోరియం: 90, పట్టాభిమార్కెట్సు, మచిలీపట్నం. * విశాఖపట్నం ఎంపోరియం: 25—8—264, మెయిన్ రోడ్, విశాఖపట్నం. * వరంగల్లు ఎంపోరియం: 8/1050, స్టేషన్ రోడ్, వరంగల్లు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras—1. Editor: S. Radhakrishna.